


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడుగారి మరణం అత్యంత విషాదకరం. గుండెపోటుకు గురై నెలరోజులుగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆయన కోలుకుంటారని అనుకున్నాము. అర్జునుడుగారి మృతి పార్టీకి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## అవినీతి దాహం.. పారిశ్రామికవేత్తలకు శాపం

- స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం పట్ల పారిశ్రామిక వేత్తల్లో భయాందోళన
- విధ్వంసకర విధానాలకు బలైన పరిశ్రమలెన్నో!
- 'జె' టాక్స్ పేరుతో వేధింపులు
- పి పి ఏ ల రద్దుతో అధ్వాన్నంగా మారిన పరిస్థితి
- రాష్ట్రంలో పారిశ్రామిక స్థితిగతులపై టిడిపి వాస్తవపత్రం



"చంద్రబాబునాయుడు సీయంగా దావోస్‌కు 4 సార్లు వెళ్లి 5 లక్షల కోట్ల పెట్టుబడులు, 5.13 లక్షల ఉద్యోగాలు కల్పించారు." దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి శాసనమండలిలో లిఖితపూర్వక ప్రకటన

"ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నందుకు చాలా పశ్చాత్తాప పడుతున్నాము" ప్రముఖ సౌర విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆక్మే సోలార్ హోల్డింగ్స్ వైస్ ఛైర్మన్ శశిశేఖర్ ప్రకటన ఇది. 2020 వ సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన శశిశేఖర్ చేసిన ప్రకటన పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం పట్ల వున్న దృక్పధానికి దర్పణం పడుతుంది. ఒక్క శశిశేఖరే కాదు మోహన్ దాస్ పాయ్, వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, లతో పాటు కేంద్ర ఇంధన శాఖామంత్రి ఆర్ కె సింగ్, కేంద్ర ఇంధన శాఖ కార్యదర్శి ఆనందకుమార్ లు సైతం 2019 అనంతరం రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పీపీఏలపై అనుసరించిన వైఖరిని తప్పుబట్టారు. దీన్నిబట్టి పారిశ్రామికవేత్తల దృష్టిలో రాష్ట్రం పట్ల అభిప్రాయం ఏవిధంగా వున్నదో అవగతం అవుతున్నది. మరోవైపు రాజకీయ కక్షలు, అంతులేని అవినీతి దాహానికి ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు బలయ్యారు. సత్యం రామలింగరాజు, నిమ్మగడ్డ ప్రసాద్, కోనేరు ప్రసాద్, అరబిందో ఎండి నిత్యానందరెడ్డి, రాంకీ అయోధ్యరామిరెడ్డి, ఇండియా

II,IIIలో

## బటన్ నొక్కగానే బీసీ సర్టిఫికేట్

**ముస్లిం మైనారిటీలకు నారా లోకేష్ హామీ**

- ఏడాదిలోగా ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు
- ముస్లిం బాలికల కోసం మదర్సా
- ముస్లిం మహిళల స్వయం ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాలనలో పూర్తి పారదర్శకత తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. దూదేకులు, నూర్ బాషా కులస్తులకు బీసీ సర్టిఫికేట్ ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం వేధిస్తున్నదని ఆరోపించారు. టిడిపి అధికారం లోకి రాగానే ఫోన్ లో ఒక్క బటన్ నొక్కగానే బీసీ సర్టిఫికేట్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం దామలచెరువు లో ముస్లిం సామాజిక వర్గం ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖీ నిర్వహించారు. ముస్లిం మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను అన్నింటిని పరిష్కరించగలమని లోకేష్ హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ముస్లిం లను మోసం చేసిందని విమర్శించారు. విదేశీ విద్యా పధకం, రంజాన్ తోఫా రద్దు చేసిందని చెప్పారు. మైనారిటీ విద్యార్ధులకు ఫీజు రీ ఇంబర్స్మెంట్, మైనారిటీ వ్యాపారులకు రుణాలు, కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ సక్రమంగా అందటం లేదని వివరించారు. లోకేష్ మాట్లాడుతూ 1985 లో ఎన్టీఆర్ తొలిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, విదేశీ విద్యా, పెళ్లికానుక వంటి ఎన్నో పధకాలు అమలు చేశారని తెలిపారు. షాదీఖానాలు అభివృద్ధి, హజ్ హౌస్ ల నిర్మాణం చేసింది టిడిపి హయాంలోనేనని చెప్పారు. ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. చంద్రగిరిలో చెవిరెడ్డిని రెండుసార్లు గెలిపించినా, అక్కడి ప్రజల జీవితాలలో ఏమాత్రం మార్పురాలేదని లోకేష్ చెప్పారు. నాలుగు పదవులు వున్నప్పటికి చీర, స్వీట్ బాక్స్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. బీసీ బి లో వున్న మొన్న మైనారిటీ కులాలను ప్రభుత్వం హిందువులుగా పరిగణిస్తున్నందువల్ల ఉద్యోగ అవకాశాలతో పాటు అనేక హక్కులు కోల్పోతున్నారని

IIIలో




రేయ్, ఎవర్రా సడన్‌గా డిజైన్ ఇలా మార్చింది!

## టిడిపి నేత బచ్చుల అర్జునుడు మృతి

**గన్నవరం టిడిపి కార్యాలయానికి అర్జునుడు భౌతిక కాయం... చంద్రబాబు నివాళి**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు గురువారం కన్నుమూశారు. దాదాపు నెల రోజుల నుంచి హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అర్జునుడు విజయవాడలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అర్జునుడు పార్టీలో కొనసాగుతున్నారు. అర్జునుడు స్వగ్రామం మచిలీపట్నం. టిడిపిలో పలు పదవులు నిర్వహించిన అర్జునుడు ప్రస్తుతం శాసనమండలి సభ్యునిగా వున్నారు. 2019 ఎన్నికల అనంతరం గన్నవరం నియోజకవర్గం

IIIలో

చైతన్యరథం

# పుంగనూరు నియోజకవర్గంలో ప్రవేశించిన యువగళం పాదయాత్ర

## బాణాసంచా కాల్పులు, కేరింతల నడుమ యువనేతకు ఘనస్వాగతం



చంద్రగిరి నియోజకవర్గంలో 5రోజులపాటు సుదీర్ఘంగా సాగిన యువగళం పాదయాత్ర 32వరోజు (గురువారం) సాయంత్రం పుంగనూరు నియోజకవర్గంలో ప్రవేశించింది. పులిచర్ల మండలం రాయవారిపల్లి వద్ద అభిమానుల కేరింతలు, బాణాసందా కాల్పుల నడుమ యువనేతకు ఘనస్వాగతం పలికారు. పుంగనూరు నియోజకవర్గ ప్రజలు యువనేతపై పూలవర్షం



కురిపించారు. 32వరోజు పాదయాత్రలో చంద్రగిరి నియోజకవర్గం బందార్లపల్లె గ్రామంలో స్థానికులు లోకేష్ ను కలిశారు. రోడ్డు పై గుంతలు కారణంగా ఇబ్బందులు



పడుతున్నామని తెలిపారు. గుంతలు కూడా పూడ్చలేని ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. రోడ్లు వెయ్యడం, అభివృద్ధి చెయ్యడం జగన్ కి చేతకాదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్డు వేస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. గుంతలు పడిన రోడ్డు పై యువనేత





సెల్ఫీ దిగి జగన్ గుంతల పథకం అంటూ ఎద్దేవా చేశారు. ఊటువంక గ్రామం వద్ద స్థానికులతో యువనేత పూలమాలలతో సత్కరించారు. కుక్కలపల్లి.



దామలచెరువు గ్రామాల వద్ద యువనేతను గజమాలతో సత్కరించి భారీఎత్తున స్వాగతం పలికారు. దామలచెరువు గ్రామంలో ముస్లింలతో సమావేశమై వారి



సాదకబాధలు విన్నారు. కొండేపల్లి క్రాస్ వద్ద రైతులతో యువనేత ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. తోటతిమ్మయ్యగారిపల్లి, మొగరాల గ్రామాల్లో యువనేతకు అడుగడుగునా హారతులిచ్చి నీరాజనాలు పలికారు. చంద్రగిరివారిపల్లి రౌనక్ నగర్ వద్ద మైనారిటీలు యువనేతకు సంఘీభావం తెలిపారు. రమణయ్యగారిపల్లె వాసులు యువనేతను ఘనంగా స్వాగతించారు. 10ఎకరాల చెరకుపంట వేస్తే రూ.5లక్షల నష్టం వచ్చింది!





కూనపల్లి వద్ద మునీంద్ర అనే చెరకు రైతును యువనేత పలకరించి ఆయన కష్టాలను తెలుసుకున్నారు. తాను 10ఎకరాల చెరకు సాగుచేశానని, గిట్టుబాటు ధర లేక సంవత్సరానికి 5లక్షలు నష్టపోతున్నానని వాపోయాడు.



నల్లబెల్లానికిగిట్టుబాటు ధరలేక నష్టపోతున్నామని తెలిపాడు. 9వేలుపెట్టి మిరపనారు వేస్తే పూతవచ్చే సమయానికి ఎండిపోయిందని, దీంతో 30వేలు నష్టపోయాయని తెలిపారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో నష్టపోతున్నానని, అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలని కోరాడు.









# అవినీతి దాహం.. పారిశ్రామికవేత్తలకు శాపం



(మొదటిపేజి తరువాయి)

సిమెంట్స్ అధినేత శ్రీనివాసన్, శరత్ చంద్రారెడ్డి, మాగుంట రాఘవరెడ్డి లతో పాటు ఎంతోమంది ప్రతిష్ట కోల్పోయారు. వీరిలో కొంతమంది అధికార పార్టీకి చెందిన వారైనందున వాస్తవాలు అంగీకరించకపోవచ్చు. అవినీతి దాహం .. పారిశ్రామికవేత్తలకు శాపం అయినా పారిశ్రామిక వేత్తలుగా వారికి జరిగిన అన్యాయం ఆ రంగంపై పడుతుందనటంలో సందేహం లేదు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా మూతపడిన పరిశ్రమలు, ఇబ్బందులు పాలైన పారిశ్రామిక వేత్తల గురించి తెలుగుదేశం పార్టీ గురువారం ఒక వాస్తవపత్రం విడుదల చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ పి అశోక్ బాబు తదితరులు వాస్తవ పత్రాన్ని విడుదల చేశారు.

**ముడుపులు, రాజకీయ కక్షలకు బల్కైన పరిశ్రమలు**

4 సంవత్సరాల నుంచి పారిశ్రామికవేత్తలను అన్నివిధాలా వేధించి ఇప్పుడు సమ్మిట్ పెట్టడం రాష్ట్రం కోసం కాదు. ఎన్నికల కోసం ప్రజల్ని భ్రమల్లో ముంచడానికే. ప్రముఖ పారిశ్రామికవేత్తలు సత్యం రామలింగరాజు, నిమ్మగడ్డ ప్రసాద్, కోనేరు ప్రసాద్, అరవిందో ఎండీ నిత్యానందరెడ్డి, రాంకీ అయోధ్యరామిరెడ్డి, ఇండియా సిమెంట్స్ అధినేత శ్రీనివాసన్, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట రాఘవరెడ్డిలతోపాటు ఎంతోమంది పారిశ్రామికవేత్తలు జగన్‌రెడ్డి అవినీతి దాహానికి బలయ్యారు. జగన్‌రెడ్డి విధ్వంసకర, విద్వేష విధానాలతో గత 4 సంవత్సరాల్లో ఒక్క పరిశ్రమ కూడా ఆంధ్రప్రదేశ్‌కు రాలేదు. కడప స్టీల్‌ప్లాంట్‌కు 2 సార్లు శంకుస్థాపన చేశారు. నాలుగేళ్లలో రెండడుగులు కూడా ముందుకెళ్లలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడి చేశారు. పీపీఏలను రద్దు చేశారు. కియా యాజమాన్యంపై బెదిరింపు చర్యలకు పాల్పడ్డారు. అమర్‌రాజా, జువారి పరిశ్రమల మూసివేతకు కుట్ర పన్నారు. ముడుపులకు భయపడి అనంతపురం జిల్లా రాప్తాడు నుండి జాకీ పరిశ్రమ పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోయింది. తిరుపతి నుండి ఫాక్స్‌కాన్, రిలయన్స్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోయింది. విశాఖ నుండి ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, డేటా సెంటర్, లూలూ, ట్రైటాన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ యూనిట్ వెళ్ళిపోయాయి. కర్నూలులో మెగా సీడ్ పార్క్ నిర్వీర్యం చేశారు. అమరావతి నుండి సింగపూర్ అంకుర పరిశ్రమ, ఎక్స్‌యల్‌ఆర్ విద్యా సంస్థలు లాంటివి అనేకం పోయాయి. అలాగే అపోలో టైర్స్, రామాయపట్నం నుండి పేపర్ ఈ పల్ప్ పరిశ్రమ, బెస్ట్ బ్యాటరీ పరిశ్రమ, ట్రైటాన్ లాంటి అనేక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోయాయి.

విశాఖ-చెన్నైకి పారిశ్రామిక కారిడార్, బెంగుళూరు-ఏర్పేడు-చెన్నైకి పారిశ్రామిక కారిడార్, కాకినాడ పెట్రో కారిడార్ నిర్వీర్యం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రవేశపెట్టారు. భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచారు. పారిశ్రామిక రాయితీలు రూ.850 కోట్లు ఇవ్వలేదు. జగన్‌రెడ్డి తెచ్చిన పారిశ్రామిక విధానం వల్ల, విద్యుత్ విధానం వల్ల, ముడుపుల కోసం బెదిరింపుల వల్ల, రాజకీయ కక్షల వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం ధ్వంసం అయ్యింది. టీడీపీ పాలనలో జరిగిన 3 విశాఖ పారిశ్రామిక సమ్మిట్ల ద్వారా 16 లక్షల కోట్లు పెట్టుబడులు, 32 లక్షల ఉద్యోగాల కల్పనకు ఎంవోయులు చేసుకోవడమైనది. ఎన్నికల కోసం విశాఖ సమ్మిట్ పేరుతో ప్రజల్ని మోసం చేసే విధానాలు విడనాడాలి. పరిశ్రమలపై దాడులు, కక్షసాధింపు విధానాలు, పారిశ్రామిక, విద్యుత్ విధానాలు మార్చుకోవాలి. పారిశ్రామిక బకాయిలు వెంటనే చెల్లించాలి. ఇవి చేయకుండా సమ్మిట్ పేరుతో నాటకాలు ఆడితే ప్రజలు, పారిశ్రామికవేత్తలు మోసపోరని గుర్తుంచుకోవాలి. ఆర్థిక ప్రగతి ద్వారా తలసరి ఆదాయాన్ని, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడంలో పరిశ్రమలు కీలకపాత్ర పోషిస్తాయి. ప్రజల ఉత్పాదన సామర్థ్యం పెంపుతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక రంగంలో గత 4 ఏళ్లుగా జరిగిన పరిణామాలను ఈ వాస్తవ పత్రం ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తున్నాం. పారిశ్రామిక వేత్తల వ్యాఖ్యలు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరై రాష్ట్రంలో ఉన్న వనరులను పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని వివరించి పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ గత 4 సంవత్సరాల్లో జగన్‌రెడ్డి కేవలం ఒక్కసారి మాత్రమే పర్యటించారు. టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు 5 ఏళ్లలో 4 సార్లు పర్యటించి ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. దావోస్‌లో చలి ఎక్కువగా ఉంటుంది. అందుకే వెళ్లడం లేదని ప్రభుత్వ పెద్దలు చెప్పడం బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. సరైన ఆధారాలు లేకుండా అన్ని పీపీఏలనూ రద్దు చేయడం తప్పు. పారదర్శకంగా వ్యవహరించకపోతే పెట్టుబడుల క్రమం, అభివృద్ధి దెబ్బతింటుంది. కేంద్ర ఇంధన శాఖా మంత్రి ఆర్కే సింగ్ రాష్ట్రానికి లేఖ (21.08.2019). "జగన్‌ది ప్రభుత్వ టెర్రరిజం... ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని జగన్‌రెడ్డి చేతులారా నాశనం చేస్తున్నారు."

మోహన్‌దాస్‌పై 12 నవంబర్ 2019 "ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నందుకు చాలా పశ్చాత్తాపపడుతున్నాం". శశిశేఖర్, సౌర విద్యుత్ ఉత్పత్తి సంస్థ, ఆక్మే సోలార్ హెూల్డింగ్స్ వైస్ ఛైర్మన్ (ఫిబ్రవరి 10, 2020) "పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని అనుకోవడం లేదు. ఎందుకంటే అక్కడ తన విధానాలను మారుస్తూ ఉంటుంది".

వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్. "పీపీఏల పున: సమీక్ష వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కోల్పోవాల్సి వస్తుంది. భవిష్యత్తులో కంపెనీలు రాష్ట్రం, దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి సంశయిస్తాయి" అని కేంద్ర ఇందన శాఖ కార్యదర్శి ఆనంద కుమార్ 06.06.2019 న పీపీఏల రద్దుపై రాష్ట్రానికి లేఖ.

**పరిశ్రమలకు అందని రాయితీలు**

ప్రతి ఏడాది ఆగస్టు మొదటి వారంలో పరిశ్రమలకు, ఎంయస్‌యంఈలకు రాయితీలు అందిస్తామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు పేపర్లకే పరిమితమయ్యాయి. ఎంయస్‌యంఈ లకు కోవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఆదుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ముక్కుపిండి పన్నులు వసూలు చేశారు. ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా పరిశ్రమలకు వార్షిక లైసెన్స్ ఫీజు, మున్సిపల్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, సైన్‌బోర్డు పన్ను, లేబర్ ట్యాక్స్, చెత్త పన్ను వంటి వాటితో పారిశ్రామికవేత్తల నడ్డి విరుస్తున్నారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లిస్తున్న వ్యాపారులకు రాయితీలు ఇవ్వలేదు. కానీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి చెందిన గోడౌన్లకు నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక పన్ను రాయితీలు కల్పించారు.

**పాతాళంలోకి పారిశ్రామిక ప్రగతి.. పెరిగిపోయిన నిరుద్యోగం**

పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమై పారిశ్రామికవేత్తలను జె-ట్యాక్స్ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం నిరుద్యోగిత రేటు 3.6% ఉండగా, నేడు అది 13.5%నికి చేరింది. ఉపాధి దొరక్క గత నాలుగేళ్లలో 350 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు. రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో 2018-19లో రూ.19,671 కోట్లతో దేశంలోనే మన రాష్ట్రం మూడో స్థానంలో నిలిస్తే నేడు రూ.2,577 కోట్లతో 13వ స్థానానికి దిగజార్చారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ఉత్తరాంధ్రలో అత్యంత కీలకమైన 3 జూట్ మిల్లులను మూసేసి 50 వేల మందిని రోడ్డున పడేశారు. షుగర్ ఫ్యాక్టరీల స్థలాలను దిగమింగేందుకు రాష్ట్రంలోని కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలన్నింటినీ మూసివేయించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ అభివృద్ధిపై దృష్టిసారించామంటూ గొప్పలు చెబుతూ 2022లో 6 షుగర్ ఫ్యాక్టరీలను మూసేయించారు.

**విభజన చట్టం ఊసే లేదు**

ప్రత్యేక హెూదా తీసుకొచ్చి ప్రతి జిల్లాను హైదరాబాద్‌లా మారుస్తానని ఎన్నికల ముందు ఊరూరా తిరిగి ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరోజు కూడా నోరు మెదపలేదు. ప్రత్యేకహెూదాతోనే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమని చెప్పి ఇప్పుడు రాష్ట్రంలో ప్రత్యేకహెూదా అనే మాటే లేకుండా చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కింద రాష్ట్రానికి రావాల్సిన సంస్థలు, నిధుల గురించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేదు. విభజన చట్టం కింద రాష్ట్రానికి రావలసిన మెట్రో రైలు, ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే జోన్ వంటి కీలక అంశాలపై కూడా జగన్‌రెడ్డి సాధించలేకపోయారు.

నాడు సింగిల్ విండో, నేడు జె-ట్యాక్స్ విండో. పరిశ్రమలకు శరవేగంగా అనుమతులిస్తూ పెట్టుబడులు ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 19 శాఖల నుండి 74 రకాల సేవలను 21 రోజుల్లో అనుమతిచ్చేలా చర్యలు తీసుకుంటే నేడు పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలంటే జె-ట్యాక్స్ చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. జె-ట్యాక్స్ చెల్లించకపోవడంతో అనేక పరిశ్రమల ఫైళ్లు పక్కన పెట్టారనే విషయాన్ని పారిశ్రామికవేత్తలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

అంతర్జాతీయ వ్యాపార అనుకూలత విధానాలతో బెంచ్ మార్క్ ఏర్పాటుచేసి పెట్టుబడిదారులకు అవసరమైన సేవలను నాడు టీడీపీ ప్రభుత్వం అందిస్తే నేడు విధ్వంసకర విధానాలతో జె-ట్యాక్స్ కోసం పారిశ్రామికవేత్తలను బెదిరించి అంతర్జాతీయంగా అప్రతిష్ట మూటగట్టుకున్నారు. పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టం సింగిల్ డెస్క్ పోర్టల్, వాణిజ్య సంస్కరణలు వేగవంతంగా అమలు వంటి విధానాలతో టీడీపీ చేపట్టిన కార్యక్రమాలను అర్ధాంతరంగా నిలిపివేశారు.

అనర్హులకు ఏపీఐఐసీ భూములు ఏపీఐఐసిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. పారిశ్రామిక ప్రగతికి ఉపయోగించాల్సిన ఈ సంస్థను అధికార పార్టీ నేతల అనుచరులు బినామీల అభివృద్ధికి పాటుపడే సంస్థగా తీర్చిదిద్దారు. కొత్త ఆలోచనలతో ప్రణాళికలతో ముందుకు వచ్చే నిరుద్యోగ యువతకు, పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలపై రుణం అందించడంతోపాటు భూములు కేటాయించాల్సిన ఈ సంస్థ అర్హులను పక్కన పెట్టి అనర్హులకు పెద్దపీట వేస్తున్నారు. ఆటోనగర్, పారిశ్రామికవాడల్లో ఉన్న విలువైన భూములను దక్కించుకునేందుకు అక్కడ ఉన్న పరిశ్రమలకు పొగబెట్టి బయటకు పంపుతున్నారు. నోటీసులిస్తూ బలవంతంగా బయటకు తరలిస్తూ ఆ భూములను వైసీపీ నేతలు అన్యాక్రాంతం చేస్తున్నారు.

III లో

# బటన్ నొక్కగానే బీసీ సర్టిఫికేట్



(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. టిడిపి అధికరంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించగలమని హామీ ఇచ్చారు. టిడిపి హయాంలో ఉర్దూ యునివర్సిటీ తీసుకురావతమే కాకుండా, ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేసినట్టు చెప్పారు. ముస్లిం లకు టిడిపి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించిందని తెలిపారు.

**చర్చకు సిద్ధం**

ఎవరి పాలనలో ముస్లిం లకు మేలు జరిగిందనే విషయంపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా కు లోకేష్ సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంలో పదిమంది ముస్లింలను చంపటమే గాక, 46మందిపై దాడి చేశారని ఆరోపించారు. అబ్దుల్ సలాంను వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారన్నారు. మసీదు భూములకోసం పోరాడిన నరసారావుపేట ఇబ్రహీంని నడిరోడ్డుపై నరికేసారని, పలమనేరులో బాగా చదువుకునే మిస్బా ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారని, ఎమ్మిగనూరులో హాజీరా అనే మహిళను అత్యాచారం చేసి హతమార్చారని లోకేష్ ఆరోపించారు. బిజెపి తో పొత్తు వున్నప్పటికి ముస్లిం ల అభివృద్ధి విషయంలో టిడిపి వెనుకంజ వేయలేదన్నారు. టిడిపి హయాంలో ముస్లింలపై ఒక్క దాడి జరగలేదని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే ముస్లిం బాలికలు చదువుకునేందుకు ప్రతెక మదర్సా ఏర్పాటు చేస్తామని, ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి కల్పనకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయనున్నట్టు లోకేష్ వెల్లడించారు.

# టిడిపి నేత బచ్చుల అర్జునుడి మృతి

(మొదటిపేజి తరువాయి)

అర్జునుడు టిడిపి ఇంచార్జీ గా వ్యవహరిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అర్జునుడిని పార్టీ అధినేత చంద్రబాబు పరామర్శించారు. అర్జునుడు హఠాన్మరణం పట్ల చంద్రబాబు, నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

**నేడు అంత్యక్రియలు**

బచ్చుల అర్జునుడు భౌతిక కాయాన్ని ప్రజలు, పార్టీ శ్రేణులు సందర్శనార్థం గన్నవరం లోని టిడిపి కార్యాలయానికి తరలించారు. అర్జునుడు స్వస్థలమైన మచిలీపట్నంలో శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయని ప్రకటించారు.

# అవినీతి దాహం.. పారిశ్రామికవేత్తలకు శాపం

(II తరువాయి)

**విద్యుత్‌రంగం నిర్వీర్యం**

అత్యంత కీలకమైన విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. పీపీఏలపై జగన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పలుసార్లు తప్పుపడుతూ లేఖలు రాసినా గానీ పట్టించుకోలేదు. పీపీఏల పున:సమీక్షతో పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోవలసి వస్తుందని మేధావులు చెప్పినా పట్టించుకోకుండా విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారు.

జగన్ రెడ్డి 2019 జూన్ లో సోలార్, విండ్ పీపీఏలను రద్దు చేయకముందు రెన్యువబుల్ ఎనర్జీలో రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉండేది.

చంద్రబాబునాయుడు ఐదేళ్లలో14,655 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నెలకొల్పి ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయిలో ఉన్నాం. ఒప్పందాలను రద్దు చేయడంతో దేశం ప్రపంచ దేశాల (జపాన్, ఫ్రాన్స్, యూరప్) ముందు తలదించుకోవాల్సి వచ్చింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టిన విదేశీ పెట్టుబడిదారులు భారత ప్రభుత్వానికి లేఖల ద్వారా తమ నిరసనను వ్యక్తపరిచారు. జపాన్ అంబాసిడర్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి ఇటువంటి చర్యలు పెట్టుబడిదారుల విశ్వసాన్ని దెబ్బతీస్తాయని వాపోయారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ కోతలు, పవర్ హాలిడేలు. మన అవసరాల కోసం ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనాల్సిన దుర్భర పరిస్థితి. విద్యుత్ రంగంలో కాంట్రాక్టులు మొత్తం జగన్ రెడ్డి బినామీ కంపెనీలకు కట్టబెడుతున్నారు. మూడుళ్లల్లో షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కు రూ.2,629 కోట్లు విలువైన బిల్లులు చెల్లించారు. 2019-22 మధ్య రాష్ట్రం బహిరంగ మార్కెట్ లో రూ.12,200 కోట్లకు విద్యుత్ కొనుగోలు చేసిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పవర్ హాలిడేలు 22.5 మి.యూ.ల విద్యుత్ లోటుతో 2014లో అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం 6 నెలల కాలంలోనే 24 గంటలపాటు విద్యుత్ అందించి పవర్ హాలిడే అనే మాట లేకుండా విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా నడిపించడం జరిగింది. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. యూనిట్‌కు 6 పైసల చొప్పున వసూలు చేసే సుంకాన్ని ఏకంగా రూపాయికి పెంచారు. పీపీఏలు రద్దు చేయడం, విద్యుత్ కంపెనీలకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోవడంతో పరిశ్రమలకు సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చేసే పరిస్థితి లేకుండా పోయింది. చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు పవర్ హాలిడేస్‌ను ప్రకటించడంతో లక్షలాది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. బోర్‌వెల్స్, డ్రిల్లింగ్, టవర్స్, ఇంజనీరింగ్ వంటి పరిశ్రమలు మూతపడడం జరిగింది. విద్యుత్ కోతలను గమనించే ఆటోమేటిక్ టూల్‌ను కూడా నాడు టీడీపీ హయాంలో అభివృద్ధి చేసి విద్యుత్ కోతలను నియంత్రిస్తే నేడు విద్యుత్తే అందకుండా చేస్తున్నారు. సర్‌ఛార్జ్ సర్దుబాటు రూపంలో పరిశ్రమలపై 1600 కోట్ల రూపాయల భారాన్ని మోపారు.

ఒకవైపు సంక్షోభం, మరోవైపు బ్యాంకు రుణాలు చెల్లించలేక పారిశ్రామికవేత్తలు సైతం ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకోవడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతున్నాయి.

**విశాఖ ఉక్కును కూడా వదులుకున్నారు**

దశాబ్దాలపాటు పోరాటం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును కూడా ప్రైవేటుపరం చేస్తూ లక్షలాదిమంది ప్రజల భవిష్యత్తును జగన్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టింది. పోస్కో ప్రతినిధులతో రహస్య ఒప్పందం చేసుకుని విశాఖ ఉక్కును దారాదత్తం చేస్తున్నారు. కడప జిల్లాలో ఉక్కువ పరిశ్రమ ఏర్పాటుకు తెలుగుదేశం హయాంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు నిలిపివేశారు. లిబర్టీ స్టీల్ అనే దివాలా తీసిన కంపెనీతో ఒప్పందం చేసుకుని ఏడాదిపాటు కాలం వెళ్లబుచ్చారు. ఇప్పుడు కొత్తగా జిందాల్‌తో ఒప్పందం చేసుకుని మళ్లీ శంకుస్థాపన చేశారు. పోర్టులన్నీ మాయం దేశంలో అతిపెద్దదైన కాకినాడ సెజ్, కాకినాడ పోర్టును అరవిందోకు అప్పజెప్పారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీకి రాసిచ్చారు. మచిలీపట్నం పోర్టు భూసేకరణ చేసి టెండర్లు ఖరారు చేసిన తర్వాత వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలతో రద్దు చేసి మూడున్నర ఏళ్లపాటు టెండర్ ప్రక్రియను సాగదీసి అత్యంత కీలక ప్రాజెక్టును అటకెక్కించారు. గతంలో భూసేకరణ చేపట్టిన భావనపాడు పోర్టు, రామాయపట్నం పోర్టుల నిర్మాణం సైతం 4 సంవత్సరాలు కావస్తున్నా పూర్తి చేయలేకపోయారు. పోర్టుల నిర్మాణం పేరుతో మారిటైమ్ బోర్డు నుంచి రుణాలు పొంది రూ.3 వేల కోట్లు మళ్లించారు. సిమెంటు పరిశ్రమలకు బెదిరింపులు సిమెంటు తయారీకి అవసరమైన అపార వనరుల లభ్యత రాష్ట్రంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం సిండికేట్ వ్యాపారం చేస్తూ భారతి సిమెంట్స్ కోసం మిగిలిన పరిశ్రమలను దెబ్బతీసింది. ప్రభుత్వ అవసరాల కోసం, ఇళ్ల నిర్మాణం కోసం తప్పనిసరిగా భారతీ సిమెంట్స్ మాత్రమే వాడాలంటూ ప్రభుత్వ పెద్దలు బెదిరింపులకు కూడా దిగారు. గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యాన్ని సైతం బెదిరించి వారి గనులను ఆక్రమించుకోవడం, లొంగకపోతే అక్రమ కేసులతో బెదిరించడం, వందల కోట్ల ఫైన్ వేసినటువంటి చర్యలతో ఈ పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారు.

**బుల్డోజర్‌లతో విధ్వంసం**

పారిశ్రామిక రంగంతోనే రాష్ట్రానిన అన్నివిధాలా అభివృద్ధి చేయవచ్చన్న ఉద్దేశంతో నాటి తెలుగుదేశం ప్రభుత్వం అయిదేళ్లలో వరుసగా 2016, 2017, 2018లో మూడుసార్లు విశాఖలో పారిశ్రామిక సదస్సు నిర్వహించి జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. ఆసియాలో అతిపెద్ద బ్లాక్ చెయిన్ కాన్ఫరెన్స్‌ను 2017లో, ఫిన్‌టెక్ ఫెస్టివల్‌ను విశాఖలో నిర్వహించి పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేస్తే ఆ ఒప్పందాలను కొనసాగించకుండా వేధింపులకు గురిచేశారు. 1. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఈ మాన్యుఫాక్చరింగ్ జోన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రకాశం జిల్లా పామూరు పీసీపల్లె మండలాల పరిధిలో టీడీపీ ప్రభుత్వం 5 వేల ఎకరాల మేర భూసేకరణ పూర్తిచేసి ఏపీఐఐసికి అప్పగించినా

నాలుగేళ్లుగా జగన్ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ పరిశ్రమలు పూర్తిచేసి ఉంటే లాజిస్టిక్, సౌర విద్యుత్ పలకాల తయారీ వంటి ఎన్నో పరిశ్రమలు ఇక్కడకు వచ్చి ఉండేవి.

2. ప్రపంచంలోనే వాహనాల తయారీలో దిగ్గజ సంస్థ అయిన అశోక్ ఐలాండ్‌కు టీడీపీ హయాంలో కృష్ణాజిల్లా మల్లవల్లిలో భూములు, రాయితీలు ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసీ బస్సుల ఆర్డర్ కూడా దక్కనివ్వలేదు.

3. చీరాలలో టెక్స్‌టైల్ పార్క్‌తోపాటు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరిగితే పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి అవకాశం ఉండేది. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎటువంటి ప్రగతి లేకుండా పోయింది.

4. తక్కువ వనరులతో రాష్ట్రంలోని వనరులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకువెళ్ళా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి బోర్డు (ఈడీబీ)ని టీడీపీ ప్రభుత్వం సమర్థవంతంగా ఉపయోగిస్తే నేడు సలహాదారులను తీసుకొచ్చి ఈ బోర్డును అటకెక్కించారు.

**ఐటీ పరిశ్రమల జాడే లేదు**

ఉత్పత్తి రంగంతో పోలిస్తే సేవా రంగంలో తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ మందికి ఉపాధి దొరుకుందనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం ఐటీ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తే నేటి ప్రభుత్వం దాన్ని పూర్తిగా అటకెక్కించింది. ఐటీ రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో విశాఖపట్టణం, తిరుపతి, రాజమండ్రి, మంగళగిరి, గన్నవరం ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలు తీసుకొచ్చి ఐటీ అభివృద్ధికి టీడీపీ హయాంలో బాటలు వేయడం జరిగింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐటీ కంపెనీలకు గతంలో ఇచ్చిన రాయితీలను, సబ్సిడీలను నిలిపివేశారు. చివరికి రిషికొండ ఐటీ పార్క్‌కు ఒక బస్సు వేయించండి అని ఐటీ సంస్థలు అడగాల్సిన పరిస్థిత నెలకొంది. 2017-18 టీడీపీ హయాంలో ఐటీ రంగానికి రూ.1,056 కోట్లు కేటాయిస్తే నేడు అందులో సగం కూడా కేటాయించకపోవడం ఐటీ రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే.

రుషికొండలోని 3 కొండలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్రత్యేకమైన భవనాన్ని రూపొందించి ఫిన్‌టెక్ సిటీ, స్టార్టప్ విలేజిలను ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం రాగానే వారందరినీ ఖాళీ చేయించారు. విశాఖలో అంతర్జాతీయ కంపెనీ కాండియంట్‌ను నాటి ప్రభుత్వం తీసుకువస్తే ఆ సంస్థ విస్తరణకు జగన్ ప్రభుత్వం ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. ముగింపు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అవసరమైన నిధులు అధికంగా వచ్చేది పారిశ్రామిక రంగం నుంచే. రాష్ట్రానికి శాశ్వత సంపదగా ఉండే పారిశ్రామిక రంగాన్ని నియంతృత్వ పోకడలతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు, స్వప్రయోజనాలకు సమాధి కడుతున్న జగన్‌రెడ్డిని భవిష్యత్ తరాలు క్షమించవు.

చైతన్యరథం

# మోటార్లకు మీటర్లు తిరస్కరించండి

## టిడిపి అండగా వుంటుందని నారా లోకేష్ హామీ



కొండేపల్లి క్రాస్ వద్ద రైతులతో లోకేష్ ముఖాముఖీ

**జై:** వ్యవసాయ ఖర్చులు చాలా పెరిగిపోయాయి. వ్యవసాయ పనులను ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేయాలని కోరితే ఎవరూ పట్టించుకోవడం లేదు. మా ప్రాంతంలో డ్రిప్ ఇరిగేషన్ చాలా అవసరం. దాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. విత్తనాలు, మందులు, ఎరువుల్లో కల్తీ జరుగుతోంది. మీరు అధికారంలోకి వచ్చాక ఈ సమస్యల్ని పరిష్కరించాలి.

**లోకేష్:** జగన్ రెడ్డి రైతు లేని రాజ్యాన్ని తీసుకొచ్చాడు. వ్యవసాయ పెట్టుబడిని పెంచేశారు. గిట్టుబాటు, మద్దతు ధరను పెంచేశారు. హార్టీ కల్చర్ సాగు భూముల్లో భూసార పరీక్షలు చేయాలి. కానీ వైసీపీ ప్రభుత్వం చేయడం లేదు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వ్యవసాయ పెట్టుబడిని తగ్గిస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వ్యవసాయాన్ని ఉపాధిహామీకి అనుసంధానం చేయాలనే డిమాండ్ ను కేంద్రంతో పోరాడి చేయాల్సి ఉంది. దీన్ని మేం తూచా తప్పకుండా అజెండాగా తీసుకుని నిర్వహిస్తాం. రైతును చంపడానికి మోటార్లకు మీటర్లు పెట్టేందుకు ప్రభుత్వం వస్తోంది. ఆ మీటర్లు బిగిస్తే అవే రైతుల మెడకు ఉరితాళ్లుగా మారతాయి. గ్యాస్ ధర సబ్సిడీలు మాదిరిగానే వ్యవసాయ మీటర్లను విషయంలోనూ మోసం చేస్తారు. పంపుసెట్లకు మీటర్లు పెడతామని వస్తే ఒప్పుకోవద్దు..మేం మీకు అండగా ఉంటాం.

**శ్రీరాములు:** విద్యుత్ కనెక్షన్లు ప్రభుత్వం సకాలంలో అందించడం లేదు. గత ప్రభుత్వాలు వైర్లు, పోల్స్ సబ్సిడీపై ఇచ్చేవి. ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు. గతంలో రిజిస్ట్రేషన్లు అయిన భూములను కూడా నేడు డీకేటీ భూములు అంటున్నారు. పశువులకు వైద్యం చేయించేందుకు ప్రతిసారి టౌన్ కు తీసుకెళ్లాల్సివస్తోంది. గ్రామాల్లోనే పశువుల ఆసుపత్రులను ఏర్పాటు చేయాలి. ఉచితంగా మందులు, దాణా ఇప్పించాలి.

**లోకేష్:** గతంలో చంద్రబాబు పాలనలో నాణ్యమైన విద్యుత్ ను రైతులకు అందించారు. ఫీడర్, ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ అవసరాలను మొత్తాన్ని చంద్రబాబు ప్రతిరోజు సమీక్షించేవారు. నేడు ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోతే పట్టించుకునే దిక్కులేదు. రైతులకు సమస్యలు తప్ప సంతోషం లేదు. గతంలో చంద్రబాబు పాలనలో ఏ విధంగా మీకు సదుపాయాలు, సౌకర్యాలు ఉండేవో వాటిని మేం తీసుకొస్తాం. పాడిరైతులకు పశుగ్రాసాన్ని చంద్రబాబు పాలనలో సబ్సిడీపై ఇచ్చేవారు. పశువులకు అనారోగ్య సమస్యలు వస్తే గోపాలమిత్రలతో వైద్యసహాయం అందించేవారు. నేడు అవేమీ లేవు. పాల దిగుబడి తీవ్రంగా తగ్గిపోయింది. పెట్టుబడి పెరిగింది. పాలకు గిట్టుబాటు ధర లభించడం లేదు.

జగన్ రెడ్డి హాలిడే సీఎం. అందుకే క్రాప్, ఆక్వా హాలిడేలతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. చంద్రబాబు పాలనలో ఒక్కో రైతుపై రూ.70వేల తలసరి అప్పు ఉంటే నేడు జగన్ రెడ్డి రూ.2.50లక్షలకు పెంచాడు. ఏ రాష్ట్రంలోనూ రైతులపై ఇంత అప్పు లేదని కేంద్ర నివేదికలు చెబుతున్నాయి. వైసీపీ పాలనలో కొండలు, గుట్టలు, చెరువులు అన్నింటినీ వైసీపీ పాలకులు కబ్జా చేస్తున్నారు. డీకేటీ భూములపై యజమానులకే హక్కు ఉండేలా చట్టం తెస్తాం.

**లోకనాథం:** మొగరాల పంచాయతీలో నీటి ఎద్దడి చాలా ఎక్కువ. హంద్రీనీవా నుండి సబ్ ఛానల్ ద్వారా మా చెరువుకు నీరు ఇవ్వగలిగితే మాకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పంటలు వేసే పరిస్థితి ఉండడం లేదు. మా ప్రాంతంలో గతంలో చెరకు వేసేవారు. నేడు నల్లబెల్లం పేరుతో అధికారులు చెరకు రైతులను ఇబ్బందిపెడుతున్నారు.

**లోకేష్:** రాయలసీమలోని చెరకు ఫ్యాక్టరీలను 4 నుండి 6కు పెంచుతామని అన్నారు. కానీ నేడు ఒక్క ఫ్యాక్టరీకే జగన్ రెడ్డి పరిమితం చేశాడు. నల్లబెల్లం పేరుతో జగన్ సర్కార్ రైతులను చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యే. చంద్రబాబు సీఎంగా ఉండగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కాదు. వ్యవసాయశాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి సీబీఐ చుట్టూ తిరుగుతున్నాడు. రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేశాడు. మాజీమంత్రి అనిల్ కుమార్ 2021నాటికి పోలవరం పూర్తిచేస్తానని బల్లగుద్ది చెప్పి, మంత్రిపదవి నుండి పోయాడు. నేడు మంత్రిగా ఉన్న అంబటి రోడ్లపై డ్యాన్సులు వేస్తున్నాడే తప్ప పోలవరాన్ని పట్టించుకోవడం లేదు. ముఖ్యమంత్రి కనీసం పోలవరాన్ని పట్టించుకోవడం లేదు.

**ఈశ్వరరెడ్డి:** మా గ్రామం తిరుమాలపల్లిలో చెరువు ఉంది. అది ఇటీవల వచ్చిన వరదలకు కట్టతెగిపోయింది. ఆ చెరువును క్రికెట్ స్టేడియం చేయాలని ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. మా భూములను రాజకీయ కక్షలతో కబ్జాచేస్తున్నారు. రైతులకు ప్రత్యేకంగా గుర్తింపుకార్డులు ఇవ్వండి.

**లోకేష్:** భూకబ్జా అనేది వైసీపీ వాళ్ల బ్రాండ్. చెరువు, కొండలు, గుట్టలను కబ్జాలు చేస్తున్నారు. పాత రికార్డులను తీసుకుని, విచారణ జరిపించి కబ్జా చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటాం. దళితుల చేతుల్లో ఉన్న భూముల సంఖ్య వైసీపీ పాలనలో చాలా తగ్గిపోయాయి. వైసీపీ వాళ్లు దళితుల భూములు లాక్కుంటున్నారు. వారందరికీ టీడీపీ అధికారంలోకి వచ్చాక న్యాయం చేసి, వారి భూములు వారికి ఇప్పిస్తాం. రైతులకు గుర్తింపుకార్డులివ్వడం చాలా చిన్నపని. టెక్నాలజీ ద్వారా ఈ కార్డులు మీ ఫోన్ లో వచ్చేలా చేస్తాం. రైతుల భూముల పట్టాదారు పాస్ పుస్తకంపై జగన్ రెడ్డి ఫోటోలు ముద్రించుకుంటున్నారు. కౌలురైతులకు కూడా ప్రత్యేక కార్యాచరణ ద్వారా న్యాయం చేస్తాం.

**చిట్టిబాబునాయుడు:** అన్నిరకాల పంటలు పండించి నష్టపోయి చివరకు మామిడి పంట పండిస్తున్నాం. పురుగు మందుల్లో నాణ్యత లేక 5సార్లు మందులు కొట్టించినా పంట దిగుబడి రావడం లేదు. వచ్చిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా దళారి వ్యవస్థ దోచుకుంటోంది. కౌలు వ్యవసాయం చేసే పరిస్థితి కూడా పోయింది. రోడ్లు సరిగాలేక పంట కొనుగోలు చేసేందుకు వ్యాపారులు రావడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక రైతులకు న్యాయం చేయాలి.

**లోకేష్:** జగన్ రెడ్డి ప్రభుత్వం తయారుచేస్తున్న కల్తీ మద్యం పురుగుల మందు కంటే పవర్ ఫుల్ గా పనిచేస్తోందని ల్యాబ్ రిపోర్టులు చెబుతున్నాయి. పురుగుల మందులు నుండి మనుషులు తాగే మద్యం వరకు అన్నీ కల్తీలే. జగన్ ప్రభుత్వమే కల్తీ ప్రభుత్వం. ముఖ్యమంత్రికి సమర్థత లేకనే రైతులకు ఈ దుస్థితి వచ్చింది. మీ ప్రాంతంలో రైతులకు అందుబాటులో మార్కెట్ యార్డ్, కోల్డ్ స్టోరేజ్ లను తీసుకొస్తాం.

ఉత్తరభారతదేశంలో ఆమ్ చూర్ ను తయారుచేస్తున్నారు. దానిపైనా రైతులు దృష్టిపెడితే దానికి సంబంధించిన యంత్రాలను మేం ఏర్పాటు చేస్తాం. ఉత్తరభారతదేశానికి మీరే ఆమ్ చూర్ సరఫరాచేసేలా తయారుచేస్తాం. గత పాలనలో ఆస్ట్రేలియా టెక్నాలజీతో రోడ్లు వేయించాను. అదేవిధంగా మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత డొంకరోడ్లు కూడా నిర్మిస్తాం. చంద్రగిరి నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగిరితేనే మీ కష్టాలు తీరతాయి. అభివృద్ధి జరుగుతుంది. చెవిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు చీర, స్వీట్ బాక్స్, చెవిలో పువ్వు మాత్రమే ఇచ్చాడు. మీ జీవితాల్లో ఏ మార్పూ రాలేదు. చెవిరెడ్డి చెవులో పువ్వుపెట్టి, చీర, ప్యాంటు ఇచ్చేలా మిమ్మల్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తాం.

**రామనాథం:** రాయలసీమలో గతంలో చెరకు, వరి పండించేవారు. కానీ నేడు మామిడి పంట పండిస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు చదువుకుని బెంగళూరు, చెన్నై వెళ్లి తమ తల్లిదండ్రులను కూడా తీసుకెళ్లిపోతున్నారు. వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పురుగుమందులు నాణ్యత లేక దిగుబడి రావడం లేదు. డ్రిప్ ఇరిగేషన్ లేదు.

**లోకేష్:** మీ ఓటును అమ్ముకున్నంతకాలం మీ జీవితాలు బాగుపడవు. రైతులకు గిట్టుబాటు ధర రాదు. వ్యవసాయం నష్టాల్లోనే ఉండిపోతుంది. వచ్చే ఎన్నికల్లోనూ ఇంటికి కేజీ బంగారం ఇస్తాం అంటారు. రూ.5వేలు ఓటుకు పంచుతాడు. మీరు ఓట్లు వేస్తే మళ్లీ గెలిచి మీ నడ్డి విరుస్తాడు. చంద్రబాబు ఒకే ఒక్క సంతకంతో రైతుల రుణాలను మాఫీ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలను అందించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని. జనవరిలోనే ధరలను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ నాలుగేళ్లలో ఒక్కసారి కూడా ప్రకటించలేదు. గిట్టుబాటు ధర కల్పించేందుకు ధరల స్థిరీకరణ నిధి రూ.3వేల కోట్లు కేటాయిస్తామని అన్నారు. అదీ లేదు. పంట బీమాలు లేవు. ప్రకృతి విపత్తులు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అబద్ధాలు చెప్పడంతో జగన్ రెడ్డి సిద్ధహస్తుడు. వివేకాను చంపి ఆ నెపాన్ని చంద్రబాబుపై నెట్టాడు. ఇటువంటి హంతకుడు, మోసగాడిని మరోసారి నమ్మి మోసపోవద్దు. మీ సంక్షేమాన్ని కోరే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరుతున్నాం.



## తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి గారు,

యువగళం పాదయాత్రలో గంజాయి పర్యవసానాలు నేను చూసినవి, విన్నవే చర్యలు తీసుకోవాలని కోరాను. గంజాయికి బానిసలైన పిల్లల తల్లిదండ్రుల ఆవేదనని నేను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. 2022లో రాష్ట్ర వ్యాప్తంగా లక్షాఇరవై వేల కేజీల గంజాయిని సీజ్ చేశామని మీరే చెబుతున్నారు. గంజాయితో ఏపీ యువత భవిత అంధకారం అవుతోందని భయంతోనే ఎన్సీబీకి ఫిర్యాదు చేశాను. నేను నిరాధార ఆరోపణలు చేస్తున్నానని అంటున్న ఎస్పీ గారూ, ఇదిగోండి గంజాయి ఆనవాళ్లు, ఇవిగోండి మీ జిల్లా స్కూళ్లలో అసాంఘికకార్యకలాపాల ముద్రలు. చర్యలు తీసుకునే దమ్ముందా మీకు? వైసీపీ అవినీతిని ప్రశ్నించిన సుబ్బారావు గుప్తా చేతిలో గంజాయి పెట్టి అరెస్టు చేయడం గంజాయి నిరోధం కాదు ఎస్పీ గారూ!

**నారా లోకేష్**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# పోలీసులా ? వైసిపి కార్యకర్తలా ?

పాదయాత్రను అడ్డుకోవడంలో చూపే శ్రద్ధ గంజాయి నిర్మూలనపై పెడితే బాగుంటుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారులు వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజా సమ్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించే సంస్కృతిని వీడాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. పోలీసులు వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తూ లోకేష్ పాదయాత్రపై అవాకులు చవాకులు పేలడం దారుణమన్నారు. ఈ మేరకు యువగళం పాదయాత్ర క్యాంప్ సైట్ నుంచి మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర గురువారం చంద్రగిరి నుంచి రాజంపేట పార్లమెంట్ పరిధిలోకి ప్రవేసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల వారి సమస్యలు యువనేత దృష్టికి తీసుకురావడాన్ని జీర్ణించుకోలేని ఎస్పీ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం దుర్మార్గమన్నారు. తిరుపతిలో అత్యధికంగా గంజాయి అక్రమర రవాణా జరుగుతున్నా పట్టించుకోని జిల్లా ఎస్పీ... లోకేష్ పాదయాత్రలో మాట్లాడిన వాటికి రాజకీయ నాయకుడి మాదిరి కౌంటర్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతిలో గంజాయి వల్ల అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అధికారులు చూసిచూడనట్లు వ్యవహిస్తున్నారనే విషయాన్ని పాదయాత్రలో మహిళలు లోకేష్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన ఆయన ఎస్పికి లేఖ రాయడం జరిగిందన్నారు. లోకేష్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైసీపీ నేతలు మాటలను వల్లెవేస్తూ రాజకీయ ప్రకటనలు చేయడం భావ్యమా? అని ప్రశ్నించారు. పాదయాత్రకు ఆటంకం కలిగించడంపై పెట్టిన శ్రద్ధ లోకేష్ పై కేసులు పెట్టడంలో చూపిస్తున్న ఉత్సాహం గంజాయిని నియత్రించడంలో చూపించకపోవడం బాధాకరమని అన్నారు.

**రాష్ట్ర అధికార ప్రతినిధి జి.ఎన్‌సుధాకర్ రెడ్డి** మాట్లాడుతూ.. గతంలో అనేక మంది నేతలు పాదయాత్ర చేశారు. వారిని ఏనాడు ఏ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. కానీ వైసీపీ మాత్రం యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను అడుగడుగున అడ్డుంకులు సృష్టిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జి.ఎన్ సుధాకర్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పాదయాత్రతో పాటు సైకిల్ యాత్ర కూడా చేశారు. ఉన్న మాటంటే ఉలికిపాటు ఎక్కువ అన్నట్లు తిరుపతిలో జరుగుతున్న అరచకాలపై లోకేష్ ప్రశ్నిస్తే పోలీసులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. చంద్రగిరిలో ఓ బాలిక గంజాయికి బానిసగా మారిన విషయాన్ని తల్లే స్వయంగా పోలీసులు ఫిర్యాదు చేస్తే ఇంత వరకు దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని సుధాకర్ రెడ్డి నిలదీశారు. టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించేందుకు చూపిస్తున్నశ్రద్ధ ప్రజా సేవకు వినియోగిస్తే మంచిదని హితవు పలికారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 19వి ప్రకారం ఎవరైనా, ఎప్పుడైనా శాంతియుత మార్గంలో తమ అభిప్రాయాలను తెలియజేచ్చునని. కానీ రాజ్యాంగాన్ని కల్పించిన హక్కును వైసీపీ నేతలతో కలిసి పోలీసు అధికారులే కాలరాయడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నేతల అండదండలతో రౌడీలు, గూండాలు రోజురోజుకు విచ్చలవిడిగా వ్యవరిస్తున్నా పట్టించుకోని పోలీసులు... ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వారిపై కేసులు బనాయించడం దారుణమన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్, ల్యాండ్, శాండ్, మైన్, వైన్ పేరుతో విచ్చలవిడిగా దోపిడికి పాల్పడుతన్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాన్‌బాష** మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేని తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు తప్పుడు కేసులతో అడ్డుకోవాలని చూడటం మంచిది కాదని మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాన్ భాష వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తున్న వారిపై పోలీసుల్ కేసులు పెట్టడం గతంలో ఎక్కడా చూడలేదని. వైసీపీ నేతలకు ఊడిగం చేస్తూ టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం మానుకోవాలన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు.

## ఉడత ఊపులకు టిడిపి బెదరదు : ఎం.ఎస్ రాజు

జగన్, అతనిపార్టీ గాలివాటంలో పుట్టుకొచ్చిన పిచ్చిమొక్కలు. జగన్ అతని మంత్రుల ఉడత ఊపులకు టీడీపీ వణకదు.. బెణకదని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. "యువగళం పాదయాత్ర 400కిలోమీటర్లు పూర్తయింది. ప్రతి 30కిలోమీటర్లకు ఒకకేసు చొప్పున ఈప్రభుత్వం లోకేశ్ పై 12తప్పుడు కేసులు పెట్టింది. వాటిలో 10కేసులు పోలీసులు పెట్టినవే. లోకేశ్ సహా, ఇతరటీడీపీనేతలపై తప్పుడుకేసులు పెట్టడానికి జగన్ రెడ్డి దళిత పో లీసుల్నే పావులుగా వాడుకుంటున్నాడు. దళిత పోలీసులు ఈవిషయం గమనించాలి. లోకేశ్ టీడీపీ పోలీసులకు వ్యతిరేకం కాదు. జగన్ రెడ్డి ఆదేశాలే రాజ్యాం గంగా భావించే పోలీస్ అధికా రుల్ని తాము తప్పుపడుతున్నాం. లోకేశ్ ఎక్కడా ఎవరికీ ఇబ్బందిలేకుండా ప్రజలసమస్య లు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

తెలుగుదేశంపార్టీకి సవాళ్లు విసిరే స్థాయి జగన్ కు లేదు...తెనాలిలో జగన్ రెడ్డి హావభావాలు, అరుపులు, కేకలు, సవాళ్లు పులకేశిని గుర్తుచేశాయి. 175 స్థానాల్లో సొంతంగా పోటీచేసే దమ్ముందా అని టీడీపీని ప్రశ్నిస్తున్నజగన్ రెడ్డి.. గతంలో తనతండ్రి ఎవరితో పొత్తులుపెట్టుకొని, ఎవరి పార్టీలను అడ్డంపెట్టుకొని అధికారంలోకి వచ్చాడో గుర్తుచేసుకుంటే మంచిది. తెలుగుదేశంపార్టీ చరిత్ర 40ఏళ్లు. అది పుట్టినప్పుడు జగన్ ఎక్క డో లాగులేసుకొని తిరిగిఉంటాడు. జగన్, అతనిపార్టీ గాలివాటంగా పుట్టుకొచ్చింది. అదొక పిచ్చిమొక్క రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న దుష్టచతుష్టయం.. జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డిలు. వారిని ఎప్పుడెప్పుడు రాష్ట్రం నుంచి తరిమికొడదా మా అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.

## రేపు టిడిపి లీగల్ సెల్ సమావేశం

తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగం (టీడీపీ లీగల్ సెల్ ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు ఈ నెల4న మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం దగ్గరలో పి.కె కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటలు వరకు జరుగుతుంది. ఈ సదస్సులో గత నాలుగు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజలపై పోలీసు వారు బనాయించిన అక్రమ కేసులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ గారి పాదయాత్ర "యువగళం"లో మరియు తెలుగుదేశం నాయకులు చేయు పార్టీ కార్యక్రమాలపై పోలీసు వారు విధిస్తున్న నిర్బంధం మరియు రాబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అనుసరించవలసిన విధానాలపై చర్చ జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హాజరవుదురు. కావున తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగంలో అన్ని స్థాయి కమిటీలలో ఉన్న న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచే న్యాయవాదులు మరియు ఇప్పటి ప్రభుత్వ రాజ్యాంగ విరుద్ధ చర్యలను నిరసించే మరియు పోరాడే న్యాయవాదులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయావలసిందిగా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు కోరారు.

## కాంట్రాక్టర్లకు శాపంగా ఇసుక దోపిడీ

ముఖ్యమంత్రి సాగిస్తున్న ఇసుకదోపిడీ, కాంట్రాక్టర్లకు శాపంగా మారింది. ఇసుకసరఫరా చేసేకాంట్రాక్టర్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడానికి జగన్ తీసుకొచ్చిన నయా ఇసుకపాలసీనే కారణం. "రాష్ట్రంలో గుత్తేదారులు ఆత్మహత్యలు చేసుకునేపరిస్థితి రావడం ఈ ప్రభుత్వానికి నిజంగా సిగ్గుచేటని, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ కార్యాలయం పైకి ఎక్కి గుత్తేదారులు ఆత్మహత్యాయ త్నానికి పాల్పడటం ముఖ్యమంత్రి చేతగానితనానికి నిదర్శనమని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.జగన్ రెడ్డి తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం అమలుచేసిన ఉచిత ఇసుకవిధానం అమలుచేయాలి.ఇసుకసరఫరా కాంట్రాక్టర్లకు డబ్బులివ్వాల్సిన ప్రభుత్వం, తమతప్పుని కప్పిపుచ్చుకోవడానికి నెపాన్ని జేపీసంస్థపై వేస్తోంది. "రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా దివాళాతీసింది అనిచెప్పడానికి కాంట్రాక్టర్ల ఆత్మహత్యాయత్నమే నిదర్శనం. ప్రభుత్వకార్యాలయంపై ఎక్కినవారంతా జగన్ జమానాలో ఇసుకరీచ్ ల నుంచి ఇసుకను సరఫరా చేసినవారు. గతంలో కూడా ఒకకాంట్రాక్టర్ అప్పులబాధ తట్టుకోలేక బం ధువుల ఇంట్లో దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. కాంట్రాక్టర్ల వెతలపై ముఖ్యమంత్రి ఏం సమా ధానం చెబుతాడని ప్రశ్నిస్తున్నాం. కాంట్రాక్టర్లతో పాటు ప్రభుత్వఉద్యోగులు కూడా సకాలంలో జీతాలు అందక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వైసీపీప్రభుత్వ హయాం లో కాంట్రాక్టర్లు తమకు రావాల్సిన బకాయిలకోసం చిప్పలుపట్టుకొని ధర్నాలు చేసిన సంఘ టన రాష్ట్రచరిత్రలో ఒకమాయని మచ్చగా మిగిలిపోయింది. అంతజరిగినా కూడా ఈ ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి సిగ్గురాలేదు.

జగన్ ప్రభుత్వంలో ప్రతిపనిలో కమీషన్లు ఎక్కువయ్యాయి. ముఖ్యమంత్రికి, మంత్రులు, ఎమ్మెల్యేలకు దక్కాల్సిన వాటాలు క్రమంతప్పకుండా ఇస్తేనే గుత్తేదారుల్ని, ప్రభుత్వం ఉపేక్షి స్తోంది. రాష్ట్రంలో ఇసుకదోపిడీ తారాస్థాయికి చేరింది. ప్రభుత్వం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఏర్పాటుచేసినా దోపిడీఆగలేదు. ఇసుకఅమ్మకాలతో ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రమే బాగుపడుతున్నారు. కాంట్రాక్టర్లు ఇసుకపై ఆధారపడి బతికేవారి పరి స్థితి మాత్రం చాలావాలా దారుణంగా ఉంది. వైసీపీప్రభుత్వంపై ఇప్పటివరకు 1500కు పైగా కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయి. న్యాయస్థానాలు చెప్పినా గుత్తేదారులకు ప్రభుత్వం డబ్బులివ్వకపోవడంతో, వారుపదేపదే న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తున్నారు. కాంట్రాక్టర్లు తమకు డబ్బులివ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటుంటే, ఏపీ మినరల్ కార్పొరే షన్ సంస్థకు జేపీ సంస్థ బకాయిలు పడిందని అధికారులు చెబుతున్నారు. జేపీసంస్థను అధి కారులు ఎందుకు నిలదీసి, రావాల్సిన సొమ్ముని రాబట్టులేకపోతున్నారని ప్రశ్నిస్తున్నాం. ఇసుక రీచ్ లనుంచి ఇసుక బయటకుపోకముందే ప్రభుత్వానికి డబ్బువస్తుంది. కానీ కాంట్రా క్టర్లకు డబ్బులుఇవ్వడానికి మాత్రం కుంటిసాకులు చెబుతోంది. జగన్ తీసుకొచ్చిన నూతన ఇసుకపాలసీ మొత్తం దోపిడీకోసం తీసుకొచ్చిందే.

# తప్పుడు కేసులతో గిట్టనివారిపై వేధింపులు : వర్ల

తానంటే గిట్టనివారిని ముఖ్యమంత్రి తప్పుడుకేసులతో సాధిస్తున్నాడు. సుబ్బారావుగుప్తా, దళితయువకుడు అజయ కుమార్ లపై తప్పుడు గంజాయికేసులు పెట్టి. వేధించడం జగన్ రెడ్డి రాచరికపోకడకు నిదర్శనమని. సుబ్బారావుగుప్తాపై గంజాయికేసు పెట్టినందుకు పోలీసులు సిగ్గుపడాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య అన్నారు. సరైన పోలీస్ అధికారి విచారిస్తే, ఆకేసులో ఏ1 ముఖ్యమంత్రి అయితే. ఏ2 డీజీపీ అవుతాడని అన్నారు. "రాష్ట్రంలో రాచరికపాలన సాగుతోందని. జగన్ రెడ్డి తనసుతాను ఒకరాజులా భావిస్తూ, తానంటే గిట్టనివాళ్లను దారుణంగా హింసిస్తున్నారని. తప్పుడుకేసులతో వారిని జైళ్లకుపంపుతున్నాడని. ప్రజాస్వామ్యపాలనలో ఇలాంటివాటికి తావుఉండదని తెలిసికూడా ముఖ్య మంత్రి నియంతలా వ్యవహరించడం దురదృష్టకరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య అభిప్రాయపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయాకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు . గంజాయి పండించేవారు.. సరఫరాదారులు, విక్రయదారుల్ని కఠినంగా శిక్షించాల్సిన ముఖ్యమంత్రి దాన్నే తన కక్షసాధింపులకు సాధనంగా వాడుకోవడం సిగ్గుచేటు. సుబ్బారావుగుప్తాపై పెట్టిన దొంగగంజాయికేసు భవిష్యత్ లో ముఖ్యమంత్రి మెడకే ఉరితాడు అవుతుంది. "ఒంగోలుకు చెందిన సుబ్బారావుగుప్తా గతంలో ముఖ్యమంత్రి తీరుని. వైసీపీప్రభుత్వ చర్యల ను ప్రశ్నించాడన్న అక్కసుతో అతనిపై బాలినేనిశ్రీనివాసరెడ్డి అనుచరులు దాడికిపాల్పడ్డారు. సుబ్బారావు గుప్తాను బాలినేని అనుచరులు చావబాదారు. ఆఘటన జరిగిన నాటినుంచీ సుబ్బారావుగుప్తాని జగన్మోహన్ రెడ్డి వెంటాడుతూనే ఉన్నాడు. దొంగకేసులు పెట్టడంలో నిష్ణాతులైన రాష్ట్రపోలీసులు నిన్న సుబ్బారావుగుప్తాపై ఒంగోలులో గంజాయికేసు పెట్టారు. అతనివద్ద గంజాయిదొరికిందని అకారణంగా అరెస్ట్ చేశారు. సుబ్బారావుగుప్తా గంజాయి అమ్ముతున్నాడని చెప్పడానికి నిజంగా పోలీసులకు బుద్ధుందా? సుబ్బారావుగుప్తా సామాజికవర్గంలో ఎవరూ అలాగంజాయి అమ్మురు..అలాంటి పనిచేయడానికి వారికి మనసొప్పదు. కానీ పోలీసులు అతనిపై గంజాయికేసు పెట్టి.. బెయిల్ రాకుండా ఇరికించేశా రు. సుబ్బారావు గుప్తాపై పెట్టిన గంజాయికేసులో ఏ1 జగన్మోహన్ రెడ్డి అయితే. ఏ2 డీజీపీ అవుతాడు. సుబ్బారావుగుప్తాపై పెట్టిన దొంగగంజాయికేసు భవిష్యత్ లో జగన్ మెడకే ఉరితాడుగా మారుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. అజయ్ కుమార్ అనే దళితయు వకుడు గతంలో వైసీపీ సోషల్ మీడియాలో పనిచేసేవాడు.. ఎందుకో అతనికి నచ్చక బయటకువచ్చేశాడు. అతను ఒకసందర్భంలో రాష్ట్రంలో చంద్రబాబుప్రభుత్వమే అధికారం లోకి వస్తుందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే. దానికి పోలీసులు అతనిపైకూడా తప్పుడు గంజాయి కేసుపెట్టారు. ఇవన్నీచూశాక. రాష్ట్రప్రభుత్వ మద్ధతుతో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో పండించే గంజాయి ముఖ్యమంత్రి వ్యతిరేకులపై దొంగకేసులు పెట్టడానికి పోలీసు లకు బాగా ఉపయోగపడుతోంది అని చెప్పకతప్పదు. కుప్పంలో కూడా ఒకమహిళ ఇంట్లో పోలీసులు గంజాయి పెట్టడానికివెళ్లారు.. అక్కడివారు వెంటపడేసరికి పారిపోయారు. ఇవన్నీ చూస్తుంటే ముఖ్యమంత్రికి సిగ్గుగాలేదా అనిప్రశ్నిస్తున్నాం. గంజాయి పండించేవారిని, సరఫ రా, విక్రయాలుచేసేవారిని పట్టుకొని శిక్షించలేని ముఖ్యమంత్రి, పోలీస్ యంత్రాంగం ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు.



తానంటే గిట్టనివారిపై ముఖ్యమంత్రి పోలీసులతో దొంగకేసులు పెట్టించడం సరైందికాదు. పోలీ సులు వ్యవహరిస్తున్నతీరు కూడా సమంజసంకాదు. గంజాయికేసు ఎన్.డీ.పీ.ఎస్ యాక్ట్ కిందకు వస్తుంది. దానిలో రాష్ట్రపోలీసుల జోక్యం సరైనవిధానంకాదు. ముఖ్యమంత్రి, పోలీసు ల తీరుచూశాక ప్రజలుకూడా చాలాజాగ్రత్తగా ఉండాలి. ప్రతిపక్షనేతలు పవన్ కల్యాణ్. సీపీఐ రామకృష్ణలాంటి వారుకూడా అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే ఈ పోలీసులు వారి వాహ నాల్లో కూడా గంజాయిపెడతారు. జగన్ దెబ్బకు సొంతపార్టీ ఎంపీ రఘురామకృష్ణరాజే రాష్ట్రా నికి రావడానికి భయపడుతున్నాడు. అతన్ని పోలీసులు గతంలో తప్పడుకేసులో అరెస్ట్ చే సి విరగ్గొట్టారు. సొంతపార్టీ ఎంపీకి పట్టినగతే.. నెల్లూరు వైసీపీఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రిని వ్యతిరేకించాడని అత నిపై కూడా తప్పుడుకేసులుపెట్టారు. అతన్నికూడా ఏదోఒకరోజు ఈపోలీసులు తప్పుడు కేసులుపెట్టి అరెస్ట్ చేయడంఖాయం. డీజీపీగా ఉన్నవ్యక్తిని న్యాయస్థానంలో నిలుచోబెట్టి, ఐపీసీ సెక్షన్లు చదివించినప్పుడే ఆస్థానంలో ఉన్నవ్యక్తి రాజీనామా చేయాలి. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి కూడా పోలీసులతీరుపై ఆలోచించాలి.

## విశాఖ బ్రాండ్ ఇమేజ్ జగన్ దెబ్బతీశారు- మానం ప్రణవ్ గోపాల్

గ్లోబల్ సమ్మిట్ పేరుతో రాష్ట్రంలో ఏదో అద్భుతం జరుగుతుందన్నట్టు వైసీపీ నేతలు హడావుడి చేయటం సిగ్గుచేటు. గ్లోబల్ సమ్మిట్ వైసీపీ గ్లోబల్ ప్రచారం చేసుకోవటానికి తప్ప దాని వల్ల విశాఖకు గానీ. రాష్ట్రానికి గానీ రూపాయి ఉపయోగం లేదు. నాలుగేళ్లు తాడేపల్లి ప్యాలెస్ లో సేదదీరుతున్న జగన్ రెడ్డి ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ సమ్మిట్ పేరుతో విశాఖలో వీధి నాటకాలకు తెరతీశారు. నాలుగేళ్లలో రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు. ఉత్తరాంధ్రకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారో జగన్ చెప్పాలి? కొత్తగా ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా టీడీపీ హయాంలో వచ్చిన రూ. 17 లక్షల కోట్ల పెట్టుబడుల్ని వెళ్లగొట్టి యువతకు ఉపాధి లేకుండా చేశారు. భూకబ్జాలు, గంజాయి మాఫియాతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నా ఎలాంటి చర్యలు లేవు. రుషికొండను తవ్వేసి పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెట్టారు. 3 రాజధానుల పేరుతో ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి చలికాచుకోవాలంటుకున్న జగన్ కి బుద్ధి చెప్పేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## టీడీపీ జోన్ -3 సమీక్షా సమావేశం వాయిదా

టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతికి సంతాపం తెలుపుతూ (03.03.2023) అమరావతిలో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ జోనల్ స్థాయి (జోన్ -3 ) సమీక్షా సమావేశం వాయిదా వేయటం జరిగింది.

కింజరాపు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

## బచ్చుల అర్జునుడు మృతి పార్టీకి తీరని లోటు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బచ్చుల అర్జునుడు గారి మృతి సమాచారం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను.నిజాయితీకి మారుపేరు, అజాతశత్రువు అయిన అర్జునుడు గారు టిడిపి బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. వారు కన్నుమూయడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ఆయన స్మృతిలో నివాళు లర్పిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

**నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి**

సీనియర్ బీసీ నేత బచ్చుల అర్జునుడి మారణ వార్త తీవ్రంగా కలచివేసింది. ఆరోగ్యంగా తిరిగి వస్తారని ఎదురు చూసాం. తెలుగుదేశం పార్టీకి అర్జునుడి సేవలు చిరస్మరణీయం. ఆత్మీయుడు అకాల మరణం జీర్ణించుకోలేకపోతున్నాను. నా సోదరుడు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ సభ్యులంతా అండగా ఉంటాం.

**- కొల్లు రవీంద్ర, పొలిట్ బ్యూరో సభ్యులు**

గుండెపోటుకు గురై నెలరోజులుగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆయన కోలుకుంటారని అనుకున్నాము. అర్జునుడు గారి మృతి పార్టీకి తీరని లోటు. బచ్చుల అర్జునుడు గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ .....

**-నిమ్మకాయల చినరాజప్ప ,శాసనసభ్యులు ,పెద్దాపురం నియోజకవర్గం**

టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతి తీవ్ర కలతకు గురిచేసింది. అర్జునుడు పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషిచేశారు. ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మండలిలో గళం విప్పుతూ వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల్ని ఎండగట్టేవారు. అర్జునుడు మృతితో టీడీపీ ఒక సమర్థవంతమైన నాయకుడిని కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుంటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నా

**- యనమల రామకృష్ణుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు**

నిజాయితీ నిబద్ధత కల్గిన నేత బచ్చుల అర్జునుడు, ఆయన మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. బచ్చుల అర్జునుడు కృష్ణా జిల్లాలో పార్టీ బలోపేతానికి చేసిన కృషి ఎనలేనిది. ఆయన మృతి పార్టీకి తీరని లోటు. అర్జునుడు పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేవారు. పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా అర్జునుడు ముందే ఉండేవారు. ఎమ్మెల్సీగా మండలిలో వైసీపీ మంత్రుల అబద్ధాల్ని సమర్థవంతంగా తిప్పికొట్టారు. అర్జునుడి మృతితో టీడీపీ ఒక సమర్థవంతమైన నేతని కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి.

**- కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు**

టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతి పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ క్రమశిక్షణా కమిటీచైర్మన్ గా సేవలందిస్తూ అకాల మరణం చెందడం బాధాకరంమన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని, బచ్చుల అర్జునుడు పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**పంచుమర్తి అనురాధ, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి**

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాజధాని పేరు చెప్పి ఒక్క రూపాయి నిదులు లేకుండా చేశారు.
4 ఏళ్లుగా గుర్తు లేని సమిట్‌లు ఇప్పుడే గుర్తుకు వచ్చాయా?
పోలవరం, ఏలూరు నీటి ప్రాజెక్ట్‌లు గాలికి వదిలేశారు.
- బండారు సత్యనారాయణ, మాజీ మంత్రి



# క్లస్టర్, యూనిట్ ఇంఛార్జులు బాధ్యతగా పనిచేయాలి : గొల్లపల్లి

మాడుగుల నియోజకవర్గ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు బాధ్యతగా పనిచెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఇంచార్జి పివిజి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పరిశీలకులు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది విద్యావంతులు మాత్రమే ఓటర్లు గా ఉన్న ఎన్నిక అన్నారు. ఈ దుర్మార్గపు వైస్సార్సీపీ ప్రభుత్వంపై విద్యావంతు లందరు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికలలో వైస్సార్సీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి పట్టభద్రులు అంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ



చేయుచున్న డా వేపాడ చిరంజీవిరావు గెలుపు కొరకు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్‌లు బాధ్యతగా పనిచెయ్యాలని ప్రతీ ఓటర్ ను కలసి వైస్సార్సీపీ దుర్మార్గపు విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరించి చెప్పాల్సిన బాధ్యత క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పై ఉందన్నారు. మీరంతా అప్రమత్తంగా లేకపోతే గెలుపు కొరకు వైస్సార్సీపీ ప్రభుత్వం ఎన్ని దుర్మార్గాలైన చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. వాటిని దీటుగా ఎదుర్కోవలసిన బాధ్యత మీ పై వుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు డాక్టర్. వేపాడ చిరంజీవి రావు కు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదరావు, అద్దేపల్లి జగ్గారావు, జూరెడ్డి రాము, ఉండూరు దేముడు, పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోర్ట్ స్టేడియంలో విద్యావంతులైన వాకర్స్‌ను కలిసిన వేపాడ చిరంజీవి



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేసి గెలిపించమని 45వ వార్డు అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియంలో విద్యావంతులైన వాకర్స్‌ను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంను నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు నిర్వహించారు. మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచన మేరకు నియోజక వర్గ ఇన్చార్జి విజయ్‌బాబు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పైలా ముత్యాల నాయుడు రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, రాష్ట్ర పార్టీ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ బాజ్జీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్ల మెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పలిశెట్టి అప్పన్న, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుపల్లి రాజు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



ఎచ్చెర్ల, వేపాడ నియోజకవర్గ ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమితులైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, ఎచ్చెర్ల నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులతో సమావేశంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు అత్యధిక మెజారిటీతో గెలిపించలని కోరారు.

# చిరంజీవిరావు గెలుపే లక్ష్యంగా ప్రచారం




ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థి గా పోటి చేయుచున్న డా. వేపాడ చిరంజీవి రావు యొక్క గెలుపే లక్ష్యంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ప్రచారం నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ, టిడిపి ఇంచార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు విస్తృతంగా పర్యటిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవి రావు కు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా మాడుగుల లో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, శ్రీ విజ్ఞాన్ టెక్నో స్కూల్, శ్రీ శివయ్య ఇంగ్లీషు మీడియం స్కూల్, వీర్ నారాయణ ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను చిరంజీవిరావు తరఫున ప్రచారం చేసి మొదటి ఓటును చిరంజీవి రావుకు వెయ్యవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదరావు, అద్దేపల్లి జగ్గారావు, జూరెడ్డి రాము, ఉండూరు దేముడు, పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, లెక్కల మల్లేశ్వరావు, కన్నూరు సూర్య నారాయణ, గుల్లిపల్లి అర్జునరావు, డొగ్గా దేముడు నాయుడు, పేరవు కొండబాబు, కాసిరెడ్డి గణపతి, చల్లా నానాజీ, అప్పన వెంకటరమణ, మజ్జి బాబ్జి, కాళ్ళ రాజు, కల్యాణ చక్రవర్తి, సింహాచలం నాయుడు, జెల్లీ సూర్యప్రకాశ్ రావు, వరహాలు నాయుడు, జె వి యస్ ప్రసాద్, అమ్మతల్లి నాయుడు, యస్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా బండారు




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనందరావు శ్రీకాకుళం జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా నియమించడం జరిగింది. నరసన్నపేట నియోజకవర్గంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.



విశాఖపట్నం వెస్ట్, సాకేతపురం 57 వ వార్డ్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంగర యూనిట్ ఇంచార్జ్ అజయ్ బాబు, టీడీపీ ముఖ్య నాయకులు.

## అత్యుత్సాహం చూపిస్తున్న వైసిపి



వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు తేవాలి. కానీ ఇప్పుడు అత్యుత్సాహంగా సమిట్‌లు అని జగన్ హడావుడి చేస్తున్నారని టీడీపీ మాజీమంత్రి బండారు సత్యనారాయణ ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బండారు మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు హయాంలో ఎన్నో ప్రముఖ పరిశ్రమలు వచ్చాయి. ఏపీకి కొన్ని వందల పరిశ్రమలు వచ్చాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



గతంలో స్థానిక సంస్థల సభ్యులు కనీసం తన ప్రాంత సమస్యలపై గళమెత్తి ఎంతో కొంత అభివృద్ధి చేసుకునేవారు. నేడు స్థానిక సంస్థల ప్రతినిధులకు ఎక్కడా అభివృద్ధి చేయలేని పరిస్థితి. ఆఖరుకు సమస్యలను స్పందనలో పిర్యాదు చేసుకోవలసిన స్థితి.

– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు

# ఎమ్మెల్సీ అభ్యర్థి వీరవల్లికి టిడిపి మద్దతు




ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్‌కు టిడిపి మద్దతు ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల స్థానికసంస్థల శాసనమండలి సభ్యుల ఎన్నికలలో ఏపీ పంచాయతీ ఛాంబర్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు ఉమ్మడి జిల్లాలకు టిడిపి మద్దతు తెలుపుతుందని ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఏలూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక సంస్థల నిధులను దారిమళ్లించి అభివృద్ధిని నిర్వీరం చేస్తున్నందున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జడ్పీటీసీలు ఎంపీటీసీలు, ఎంపీపీలు, నగర కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్ఞతతో ఆలోచించి విజ్ఞావంతుడు స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఈనెల 13వతేదీన జరగనున్న స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించి శాసనమండలిసభకు పంపించాలని స్థానిక సంస్థల ఓటర మహాశయులను కోరారు. రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కే.జోహార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామ సీమలన్నీ అందకారంలోకి వెళ్లిపోయాయని అనేక సంస్థల నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేస్తున్న జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిడిపి మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి విజ్ఞాని ప్రజా సేవకుడు మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్ నకు అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలుపుతూ గెలిపించాలని మనవి చేశారు.ఈసమావేశంలో ఏలూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాజీ జెడ్పిటిసి కరణం పెద్దిరాజు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి వీరవల్లిని గెలిపించాలి

స్థానిక సంస్థల కోటా నుంచి జరుగుతున్న శాసనమండలి సభ్యుల ఎన్నిక సంధర్భంగా స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్‌ను గెలిపించాలని టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పిలుపునిద్చారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్న మిగిలిన ముగ్గురు ఆదాం, దాసు, పసల వెంకటా చలంలు తమ మద్దతు వీరవల్లి చంద్రశేఖర్‌కు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశం లో గన్ని వీరాంజనేయులు, శ్రీమతి తోట శీతారామలక్ష్మి, కె ఎస్ జవహర్ మాట్లాడుతూ వీరవల్లి చంద్రశేఖర్ టిడిపి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండడంతో జిల్లాలో అన్ని రాజకీయపార్టీలు మద్దతునిచ్చి ముఖ్యంగా వైసిపిలో ప్రజాస్వామ్యాన్ని స్థానిక సంస్థల అధికారాలని కాంక్షించే స్థానిక సంస్థల సభ్యులు ఆయన గెలుపునకు కృషిచేసి జగన్ ఒంటెద్దుపోకడలకు చెక్ పెట్టి కనువిప్పు కలిగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.గతంలో స్థానిక సంస్థల కోటా నుంచి జరిగిన ఎన్నికలో మేకా శేషుబాబు, అంగర రామ్మోహన్, గంగా భవానీ పోటీ పడగా స్థానిక సంస్థల సభ్యులు విజ్ఞతతో ఆత్మప్రభోధానుసారం ఓటు వేసి ప్రభుత్వం పై వ్యతిరేకతను తెలియజేశారు.

## టిడిపిలో క్రమశిక్షణ కలిగిన వారికే పదవులు : తోట సీతారామలక్ష్మి



తెలుగుదేశంపార్టీలో క్రమశిక్షణ కలిగి అంకితభావంతో పనిచేసే వారికి పదవులు లభిస్తాయని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. జిల్లా టిడిపి కార్యాలయంలో భీమవరం పట్టణ తెలుగుదేశపార్టీ నూతన కార్యవర్గ కమిటీ ఎంపికకు నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ భీమవరం పట్టణ సమీప గ్రామాలు చినాఅమీరం రాయలం కొవ్వాడ అన్నవరం తాడేరు భీమవరం మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ కోర్టులో ఉన్నందున ప్రస్తుత 39 వార్డులకు నూతన కమిటీ ఎంపిక జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు దాసరి అంజనేయులు మాట్లాడుతూ టిడిపికోసం నిబద్ధతతో కష్టించి పనిచేసే వారిని పట్టణ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ పట్టణ కమిటీ అధ్యక్ష స్థానాన్ని ఎక్కువమంది ఆశిస్తున్నందున 39 వార్డు అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షుడను ఎంపిక చేసుకోవాలని కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## జగనాసుర చరిత్రను అందరికి అందజేయాలి : మాజీ ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిఠాపురం మున్సిపాలిటి నాయకులందరితో కలిసి జగనాసుర రక్త చరిత్ర బుక్ ను అందరికీ ఇస్తూ, వార్డులో అందరికి అందజేయాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ తెలియజేశారు. విలేకరుల సమావేశంలో వర్మ మాట్లాడుతూ వివేకా క్రూర హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా వారికీ శిక్ష పడకపోతే నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారు. రాష్ట్రంలో ప్రజా, ధన, ప్రాణాలకు రక్షణ ఉండదు. అందుకే హత్యలో సుత్రదారులను జాప్యం లేకుండా సిబిఐ కోర్టులో నిలబెట్టాలని పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. పినమ్మ మాంగల్యం మంట కలిపిన జగన్ రెడ్డి నరహంతక పాలనకు అందరూ చరమగీతం పాడాలని, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఆనాడు గౌరవ చంద్రబాబు సిబిఐ దర్యాప్తు ఉండాలని చెప్పిన జగన్ రెడ్డి ఈ రోజు అవసరం లేదనట్లుగా మాట్లాడుతున్నారు. దేశంలో ఎక్కడ లేని విధముగా ఎంపీ సీట్ కాలి చేయించాలనే ఉద్దేశ్యంతో బాబాయ్‌ని హతమార్చిన ఒక రాష్ట్రం ముఖ్యమంత్రి ఎవరు ఉన్నారంటే కేవలం ఆంధ్ర రాష్ట్ర సీఎం జగన్ మాత్రమేనని అన్నారు. ఆంధ్ర ప్రజలంతా తల దించుకునేలా ఆంధ్ర రాష్ట్ర పోలీస్ వ్యవస్థపై సుప్రీంకోర్టుకు నమ్మకం లేక పక్క రాష్ట్రం అయిన హై కోర్టును సందర్శించిన సన్నివేసం మనం చూడవలసి వచ్చిందని అన్నారు.

## సొంతగూటికే దేవపాటి

### – టిడిపిలో చేరిన మాజీ ఎంపీటీసీ, 100 మంది అనుచరులు



కొత్తపేట, మాజీ ఎంపీటీసీ దేవపాటి వెంకటేశ్వరరావు తన అనుచరులతో కలిసి కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు బండారు పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈయన పార్టీలో పంచాయతీ వార్డు మెంబర్గా ఎంపీటీసీగా పనిచేశారు. సొంత పార్టీలో సొంత మనుషులతో మళ్లీ తిరిగి కలిసి పని చేయటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని మాజీ ఎంపీటీసీ దేవపాటి వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సమాజ శ్రేయస్సు కోరే వారు విజ్ఞతతో ఆలోచించి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రానికి దశ దిశ నిర్దేశించబడాలంటే చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అవసరమని టిడిపి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరు తున్నారని ఇది శుభపరిణామని బండారు అన్నారు. తాను ఏనాడు రాజకీయ స్వార్థాలు ఆశించలేదని గెలిచినా, ఓడిన ఒకేలా ఉన్నానని ప్రజా శ్రేయస్సు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ వెళుతున్నారని ఆయన అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ అంటే గిట్టనివారిపై అక్రమ గంజాయి కేసులు పెట్టడం సిగ్గుచేటు. అక్రమ గంజాయి కేసులు జగన్ మెడకే చుట్టుకుంటాయి. పోలీస్ వ్యవస్థను ప్రశ్నించేవారి గొంతునొక్కడానికి వాడటం సరైనది కాదు. - వర్ల రామయ్య, టీడీపీ నేత

# భూమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు సంబటూరు గ్రామపంచాయతీలో సంబటూరు, చెన్నంపల్లి, గ్రామాలలోని 10,11 వ బూతులలో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు (1)వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంబటూరు గ్రామ సర్పంచ్ పుత్తా ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్లను



ఇంటింటికి వెళ్లి ఓటు వేసే సరళిని వివరించారు.

# భూమిరెడ్డికి ఓటు వేసి వైసిపికి బుద్ధి చెప్పాలి



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రంలో మండల కన్వీనర్ చింతా మల్లి రెడ్డి గారి ఆధ్వర్యంలో మండలం లోని,హై స్కూల్స్, ప్రాథమిక పాఠశాలలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, గ్రామ సచివాలయాలు నందు ఉద్యోగస్తులని ఓటును అభ్యర్థిస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి ఇక్కడి నుంచే నాంది పలకాలని సూచించారు.

# పెద్ద పప్పూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పెద్దపప్పూరు మండల కేంద్రం లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం లో భాగంగా పెద్ద పప్పురు మండల కేంద్రం లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లల్లో ఉద్యోగ ఉపాధ్యాయు లతో భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి ఓటు వేయవలసింది గా అభ్యర్థిస్తున అనంతపురం జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రఘునాథ నాయుడు, జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి షెక్షవలి,రైతు అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి తెలుగు యువత నాయకులు అనిల్ కుమార్, అనిఫ్ కరణం రామ్మోహన్ నాయుడు, మండల నాయకులు రావి వెంకట నారాయణరెడ్డి, తదితరులు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డిని గెలిపించుకుందాం



చాపాడు మండలంలోని మడూరు గ్రామ పంచాయతీలో చెంచుపల్లె గ్రామంలో ని కన్వీనర్ అన్నవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టి,శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్స్ ని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వర్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శివ, ఆమీర్, సాకం సుబ్బారెడ్డి, సుధాకర్ యాదవ్,విలేకర్ సుబ్బారెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, కిరణ్ ,రాముడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపిని నమ్మితే అధోగతి తప్పదు : ఏవిఆర్ ప్రసాద్



ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన వైసిపి అరాచక దౌర్జన్యపాలన సాగిస్తున్నదని.. ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు వైసిపి నాయకులు ప్రయత్నిస్తు న్నారని నమ్మితే అధోగతి తప్పదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. గురు వారం టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్ర మైన నంద్యాలలోని ఆర్ఎస్ రోడ్డు బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ, ఎల్ఐసి ప్రధాన కార్యాలయం లలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కృపాకర్,అజ్మీర్, నాయకులు చాంద్, శరత్ . మీరావలి రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## భూమిరెడ్డికి మద్దతుగా ప్రచారం

పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారికి మద్దతుగా కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ పుత్త నరసింహారెడ్డి గారి ఆదేశాల ప్రకారం ఈరోజు పెళ్లిమరి మండలం కొండూరు యూనిట్ ఇన్చార్జి సుబ్బరామిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి గ్రాడ్యుయేట్స్ ఓటర్లను మద్దతు కోరడం జరిగినది మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఈరోజు ఇంటింటికి తిరగడం జరిగినది.




## భూమిరెడ్డిని గెలిపించుకుందాం..

మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు చాపాడు మండలంలోని చెంచుపల్లె గ్రామంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో,విలేఖరి సుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జి.సి.ఓబుల్ రెడ్డి, నంద్యాల లోకేశ్వర్ రెడ్డి,పుత్ర సూదర్శన్ రెడ్డి,శెట్టిపల్లె రాముడు తదితర కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేపట్టారు.

## ధర్మవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ధర్మవరం నియోజకవర్గం 12వ వార్డులో యూనిట్ ఇంచార్జ్ తిరుమలేష్ మరియు 12 వ వార్డు ఇంచార్జ్ షమీర్ ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మెల్సీ ఓటర్ల క్యాంపియన్ చేయడం జరిగింది.

## రాయదుర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాయదుర్గం నియోజకవర్గం రాయదుర్గంలో ఉదయం 6 గంటలకు మన బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎలక్షన్ ల భాగంగా రాయదుర్గం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మైదానంలో గ్రాడ్యుయేషన్ మరియు టీచర్స్ ను ఓటర్స్ ను కలిసి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా ప్రచారం చేసారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్ర రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని భావితరాల భవిష్యత్ కోసం పట్టభద్రులందరూ ఆలోచించి మీ యొక్క ఓటు హక్కు తప్పకుండా వాడుకోవాలని నిరుద్యోగ పట్టభద్రులకు తెలియజేస్తున్నా

– కందుల నారాయణరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే

## కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి : ఎరిక్షన్‌బాబు



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు త్రిపురాంతకం పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. యర్రగొండ పాలెం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శ్రీ వసంత సత్యనారాయణ, త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకలవల రాజా, మాజీ మండల అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మల్లెల అల్లూరి రెడ్డి, సీనియర్ నాయకులు దేవినేని చాలమయ్య, వంకాయపాటి ఆంజనేయులు, పుట్లా వెంకటేశ్వర్లు, కటికి తిరుపతయ్య, యూనిట్ ఇంచార్జి ఆళ్ళ నాసర్ రెడ్డి, నక్కా వెంకట రెడ్డి, కటికి ఏడుకొండలు, గుర్రం సునీల్, బొందలపాటి బసవయ్య, వెంకటయ్య, వెంకట నారాయణ, గాలి నాగేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు రాయుడు,టిడిపి నాయకులు కార్యకర్తలు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




నగర నియోజకవర్గ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదేశంతో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పత్తివారి మునిసిపల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో 158,159 బూత్‌ల పరిధిలోని ,ఎఫ్‌సిఐ కాలనీ, షిరిడి సాయి నగర్,రామకృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో 9వ డివిజన్ అధ్యక్షుడు పాలూరీ వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెందుర్తి వెంకటేష్, కోటంరెడ్డి సంధ్య, క్లస్టర్ ఇంచార్జీ కువ్వారప్పు.బాలాజి పాల్గొని తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాదాన్యతా ఓటును వేసి గెలిపించాలని కోరడమైనది.

## కొనకనమిట్లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కొనకనమిట్ల మండలం టిడిపి ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా మండలంలోని కొనకనమిట్ల, ఎదురాళ్లపాడు, గచింతగుంట పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బాబురావు, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,రత్నం ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా కనిగిరి పట్టణ టిడిపి ఆధ్వర్యం కనిగిరిలో ఉన్నటువంటి విద్యా సంస్థలు నందు ఉపాధ్యాయులను కలవడం జరిగింది.ఈ కార్యక్రమం లో పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కావలి మున్సిపల్ స్కూల్‌లో ఎన్నికల ప్రచారం : మాలేపాటి

కావలి పట్టణంలోని పాత ఊరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.ఈ ప్రచారం లో కృష్ణాజిల్లా, పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కావలి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు వర్ల కుమార్ రాజా కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ ఉద్యమ సంఘాల ఉమ్మడి



శాసనమండలి అభ్యర్థి ఎల్‌సి రమణారెడ్డిను తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం జెండా దిబ్బ గ్రామం నందు పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఎన్నికల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించిన నెల్లూరు జిల్లా పట్టభద్రుల ఎన్నికల కోఆర్డినేటర్ దామచర్ల సత్య గ్రామ టిడిపి నాయకులు.

## దర్శి పట్టణ విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారం



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరపు న పోటీచేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ దర్శి పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలలో ప్రచారం నిర్వహించారు. పిజిఎన్ కాంప్లెక్స్ నందు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, పరిశీలకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ నాయకులుపాల్గొన్నారు.



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం పట్టణంలోని ఒకటో వార్డులో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంచి విద్యావంతుడని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## పాశం సునీల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా తూర్పు, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా అమలాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, గూడూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యం లో స్థానిక నాయకులతో కలిసి గూడూరు రూరల్ మండ లంలో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తూర్పు రాయ లసీమ, ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని అత్యధిక మేజా రిటీతో గెలుపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ
చైతన్యరథం
https://www.telugudesam.org/



ఏపీలో నాలుగేళ్లలో 350 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ 13వ స్థానానికి దిగజారింది. పారిశ్రామిక రాయితీలు రూ.850 కోట్లు ఇవ్వలేదు. - అచ్చెన్నాయుడు, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు

## శింగనమలలో భూమిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



శింగనమల నియోజకవర్గం నార్పల మండలం లో హై స్కూల్స్ ,ఆరోగ్య కేంద్రాలు,గురుకుల పాఠశాలలు ,బ్యాంకు లలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటును భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు ఇక్కడ విజయం సాధిస్తే రాబోయే సార్వతిక ఎన్నికల్లో కూడా తప్పక విజయం సాధిస్తామని ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రతి గ్రాడ్యుయేట్ దగ్గరకి వెళ్లి వైసిపి ప్రభుత్వం వారి దుర్మార్గాలను వివరించాలన్నారు.

## రాయదుర్గంలో టిడిపి ప్రచారం



మండల కన్వీనర్ కురుబ హనుమంతు . క్లస్టర్ ఇంచార్జ్ వాల్మీకి సిద్ధప్ప ఆధ్వర్యంలో టిడిపి పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమా రామ్ గోపాల్ రెడ్డి ని గెలిపించాలంటూ రాయదుర్గం మండలం గ్రామ దొడ్ల.. టి వీరాపురం.. కొతనపల్లి.. గ్రామంలో పట్టభద్ర అభ్యర్థులను నాలుగు సంవత్సరాలుగా నిరుద్యోగుల పట్ల ఉపాధ్యాయుల పట్ల వ్యవరిస్తున్న సిపిఎస్ రద్దు అన్నాడు ప్రతినెలా ఒకటో తారీకు జీతాలు ఇవ్వలేకపోయాడు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి జనవరికి ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ అన్నాడు నిరుద్యోగులకు ఉపాధి ఇవ్వలేకపోయాడు ఈ అన్యాయానికి మీ అమూల్యమైన ఓటు వేసి భూమారామ్ గోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## లేపాక్షిలో భూమిరెడ్డి గెలుపుకై పాఠశాలల్లో ప్రచారం



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి కన్వీనర్ ఈ జయప్ప ఆధ్వర్యంలో టిడిపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ లేపాక్షి మండలంలో గల బిస్లమనంపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మరియు పంచాయతీ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ శ్రీధర్, మాజీ సర్పంచులు మాలక్క, బీసీ సెల అధ్యక్షుడు రవి. అంగడి అంజి అన్నప్ప సంజీవ నంటీష్ అశ్వతప్ప తదితర టిడిపి నాయకులు ఉద్యోగస్తులను కలిసి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని కరపత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు.

## టిడిపి ఎమ్మెల్సీని గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పాలి



దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. డోన్ పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో... డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారు.ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు శావల దేవదత్... సాయిశ్రీ డిగ్రీ కాలేజీ, నారాయణ హైస్కూల్, గురుకుల పాఠశాల,మోడల్ స్కూల్,కస్తూర్ భా గాంధీ, జూనియర్ కళాశాల, ఎల్ ఐ సి ఆఫీస్‌నందు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును 1నెంబర్ వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## మైదుకూరులో టిడిపి ప్రచారం



పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించండి.మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు చాపాడు మండలంలోని గుంత చియ్యపాడు గ్రామములో తెల్లదాల ఓబులేసు,పిట్టి ఓబులేసు,గొర్ల లక్షు య్య,భద్ర,మరియు హరికృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టి.శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్స్‌ని కోరారు. తమ విలువైన ఓటును తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేరుకు ఎదురుగా (1) అని అంకె పెట్టవలెనని ఓటర్లను అభ్యర్థించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## భూమిరెడ్డిని గెలిపించుకుందాం..

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని గెలిపించాలని శ్యామ్ కుమార్, తుగ్గలి మండలం రాతన ఏపిటిడబ్ల్యూఆర్ స్కూల్, తుగ్గలి గవర్నమెంట్ స్కూల్ , ఏఎస్ కళాశాల, కస్తూర్బా గాంధీ స్కూల్ కళాశాల, జొన్నగిరి గవర్నమెంట్ స్కూల్ , నందు భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.



ఆళ్ళగడ్డ నియోజకవర్గం.చాగల్లిమర్రి మండల కేంద్రంలో పట్టభద్ర ఓటర్లను కలసి శాశన మండలి ఎన్నికల ప్రచారం చేస్తున్న రాష్ట్ర టిడిపి కార్యరదర్శి యర్రా వేణుగోపాలరాయుడు,రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు,మండల అధ్యక్షుడు నరశింహారెడ్డి, క్లష్టర్ ఇన్ చార్జ్ అజిమొయుద్దీన్,హనీఫ్ తదితరలు.



44వ డివిజన్ లోని సత్తార్ కాలని నందు టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం చేస్తున్న డివిజన్ ఇంఛార్జి పఠాన్ ఖాజపీర్.



## భూమిరెడ్డి గెలుపుకై సమావేశం

రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలంలో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయుడు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పరిశీలుకులుగా నియమించబడిన ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధా కృష్ణయ్య (చంటి) స్థానిక టిడిపి సీనియర్ నాయకులు. అనంతరం కుంచిరెడ్డి గారి పల్లె గ్రామం నందు నాయకులు ప్రచారం నిర్వహించారు.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



గుంతలు కూడా పుడ్చలేని ప్రభుత్వం వైసిపిది. రోడ్లు వెయ్యడం, అభివృద్ధి చెయ్యడం జగన్‌కి చేత కాదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్డు వేయిస్తాం. బాగా అమలవుతున్న జగన్ గుంతల పథకం.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## స్వర్గీయ తారకరత్నకు లోకేష్ ఫౌండేషన్ ఘన నివాళులు



నందమూరి కుటుంబ వారసుడు స్వర్గీయ నందమూరి తారకరత్న అకాల మరణం బాధాకరమని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు విచారం వ్యక్తం చేశారు. గురువారం కాకినాడలో పెద్దమార్కెట్ సమీపంలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సుబ్బు, సభ్యులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరత్న నటుడిగా రాణిస్తూనే పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజాసేవలో పాల్గొనాలని సంకల్పంతో ఉన్నారని ఇంతలో అనుకోని పరిస్థితుల్లో దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా అన్న జనార్దన్ కేరేజ్ ద్వారా తారకరత్న అభిమానులు ఏర్పరచిన భోజనాలు పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తారకరత్న అభిమానులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలి: బివి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నందవరం మండలంలోని గురజాల, నాగలదిన్నె గ్రామాలలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా.బి. వి జయనాగేశ్వర రెడ్డి ముమ్మరంగా పర్యటన చేస్తూ ఆయా గ్రామాలలో గల పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించే విధంగా చేయాలని పట్టభద్రుల ఓటును అభ్యర్థించారు.

## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

మహనీయుడు నందమూరి తారకరామరావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమని హిందూపురం టీడీపీ నాయకులు మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం గంటవారి పల్లెలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.

# లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి



ఈ నెల 8, 9 , 10 తేదీలలో మదనపల్లె నియోజక వర్గంలో జరిగే నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గం ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే దొమ్మల పాటి రమేష్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం టీడీపి కార్యాలయంలో మండలాలు వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఇంచార్జి దొమ్మల పాటి రమేష్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె. వెంకటేష్ లు మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు , క్లస్టర్ ఇంచార్జ్‌లు పాల్గొని విజయవంతం చేయాలని, మరియు మార్చి 13వ తేదీ జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్, దేవరింటి శ్రీనివాసులు , తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, రాజంపేట పార్లమెంట్ రైతు నాయకులు వంటికొండ వెంకటేష్ గారు, కత్తి లక్ష్మన్న, చంద్రన్న, నరసింహులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయాలి: సురేంద్ర యాదవ్



లోకేష్ యువ గళం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ పిలుపు నిచ్చారు. కురబలకోట మండలం అంగళ్ళు పార్టీ కార్యాలయం లో గురువారం ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధి లోని పుంగనూరు, పీలేరు, మదనపల్లి , తంబళ్ళ పల్లి నియోజకవర్గం లో మార్చి 3వ తేది నుండి ప్రారంభమై మార్చి 17వరకు జరుగనున్నదని పేర్కొన్నారు. యువ గళం పాదయాత్ర కు టీడీపీ నాయకులు రాష్ట్ర బీసీ కమీటీ సభ్యులు, పార్లమెంట్ బీసీ కమీటీ సభ్యులు , నియోజకవర్గం కమీటీ , మండల బీసీ కమీటీ , బీసీ గ్రామ కమీటీ సభ్యులు నాయకులు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు అందరు పాల్గొని యువ గళం పాదయాత్ర ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. నారా లోకేష్ నాలుగు వందల రోజులు ప్రతిష్టాత్మక పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బీసీ నాయకులు టీడీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టీడీపీ కుటుంబాలకు చదలవాడ పరామర్శ

నరసరావుపేట నియోజకవర్గంలో మృతి చెందిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకులను గురువారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు పరామర్శించారు. నరసరావుపేట పట్టణం, నరసరావుపేట మండలం, రొంపిచర్ల మండలాల్లోని పలు గ్రామాల్లో సుమారు 10 టీడీపీ కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన వారి భౌతికాయాల్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలలో ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మస్కట్ బాధితులకు అండగా ఉంటాం



ఉపాధి కోసం వెళ్ళిన వలస కూలీలు మస్కట్ లో ఇబ్బందులు పడుతున్నారని, వారికి అండగా టిడిపి నిలిచి ఆదుకుంటుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష భరోసా ఇచ్చారు. పలాస టిడిపి కార్యాలయంలో గురువారం వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ళ పేట గ్రామానికి చెందిన వలస కూలీల కుటుంబ సభ్యులు పి లక్ష్మమ్మ, వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన జాడుపల్లి మీనా కుమారితో పాటు టిడిపి నాయకులు మస్కట్ లో వలస కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వలస కూలీలను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన జాడుపల్లి భాస్కరరావు, హుకుంపేటకు చెందిన వంక మాధవరావు, వంక ముకుంద, మంచినీళ్ల పేట గ్రామానికి చెందిన పి గురుమూర్తి, కవిటి మండలం చెందిన టి యుగంధర్, ఇచ్ఛాపురం చెందిన డీ సాయి, బావనపాడు కు చెందిన పి మోహన్ రావు ఇలా సుమారు 30 కుటుంబాలకు చెందిన వలస కూలీలు పనులు చేసేందుకు వెళ్ళారని, ఆరు నెలలుగా జీతాలు చెల్లించ కుండా ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. నీరు, విద్యుత్, తినడానికి తిండి లేక తిప్పలు పడుతున్నారని, ఇంటికి తిరిగి వస్తామని చెబుతున్న స్వదేశానికి రాకుండా ఇబ్బందులు పెడుతున్నారని, వాళ్ళకి న్యాయం చేయాలని విన్నవించడంతో తక్షణమే గౌతు శిరీష స్పందిస్తూ ఎంపీ రామ్మోహన్ నాయుడుతో పాటు టిడిపి ఎన్ఆర్ఐ విభాగం ప్రతి నిధులతో మాట్లాడారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

2002



జీఎంసీ బాలయోగి వర్ధంతి. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా, లోకసభ సభ్యునిగా, స్పీకర్‌గా పనిచేశారు.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**ప్రజల వద్దకే పాలన**

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లే వినూత్న కార్యక్రమానికి 1995 నవంబర్‌లో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న


- టి.డి. జనార్ధన్

శుక్రవారం, 3 మార్చి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



సోమశిల

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సోమశిల ప్రాజెక్టు పనులు 1989లో పూర్తిచేసి నెల్లూరు జిల్లాలో 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ఇల్లు కట్టుకోకపోతే పెన్షన్ కట్

సీఎం జగన్ ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఇళ్ల నిర్మాణ పథకం నీరుగారిపోతోంది. ఈ పథకాన్ని ఎలాగైనా పూర్తి చేయాలని మొండి పట్టుదలతో ఉన్న ఉన్న వైసీపీ సర్కార్ నానా తిప్పలు పడుతోంది. ఇందుకోసం లబ్ధిదారులపై అనేక రకాలుగా ఒత్తిళ్లు తెస్తున్నారు. అయినా కదలిక లేకపోవడంతో బెదిరింపుల పర్వానికి తెర తీశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇళ్లు కట్టుకోవడానికి పేదలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం మరో దురాలోచనకు పథక రచన చేసింది. ఇళ్లు కట్టుకోవడానికి నిరాకరిస్తున్న నిరుపేదల పెన్షన్లు కట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. ఒకటో తేదీన చాలామందికి పెన్షన్లు అందలేదు. ఇళ్ల అరుగుల ముందు వాలంటీర్ల కోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు. సాయంత్రానికి సచివాలయాలకు వెళ్లి ఆరా తీస్తే ఇల్లు కట్టుకోలేని వారి పెన్షన్లు నిలిపివేశారన్న విషయం తెలిసే అవక్కాయ్యారు. సెంటున్నర స్థలంలో ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని డబ్బులతో ఇల్లు ఎలా కట్టుకోవాలని ఆందోళనకు దిగారు. ఇంటికి, పెన్షన్లకు లింకు పెట్టడం ఏమాత్రం సబబుగా లేదని సచివాలయం సిబ్బందితో మాటల యుద్ధానికి దిగారు. ఇల్లు కట్టుకోకపోతే పట్టాలు తిరిగి ఇచ్చేయమని సచివాలయ సిబ్బంది బెదిరించడం దారుణమని వాపోయారు. ఇంటి నిర్మాణానికి పెన్షన్లు ముడి పెడుతూ ఇలా పేదలను వేధించడం దారుణమనే చెప్పాలి. ఈ విషయం రాష్ట్రమంతా పాకి నిరుపేదల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. ప్రభుత్వమే ఇటువంటి నిర్ణయం తీసుకుందా? లేదా అధికారులు ఇలా చేస్తున్నారా? అన్నది తెలియక అయోమయంలో పడిపోయారు. మరి అటువంటప్పుడు ప్రభుత్వం వైపు నుంచి వివరణ ఇచ్చి పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలిగా. మరి ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉన్నదన్నది అర్థం కాని విషయం. ఇది ఇలా ఉంటే గడపగడపకు కార్యక్రమంలో తమ ఇళ్ల వద్దకు వస్తున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను ఇళ్ల విషయంలో ప్రజలు నిలదీస్తున్నారు. ఇందుకు సామరస్య పూర్వకంగా సమాధానం చెప్పాల్సిన ప్రజా ప్రతినిధులు ఇళ్ల స్థలాలు నచ్చకపోతే పట్టాలు తిరిగి ఇచ్చేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కదా అని ప్రజలు ఊరుకోవటం లేదు, తీసుకోండి, మళ్లీ ఓట్లు అడగడానికి రారు కదా అంటూ ప్రజలు కూడా ఘాటుగానే సమాధానం చెబుతున్నారు. ఈ సమాధానాలు వింటున్నా ఎమ్మెల్యేల మైండ్ బ్లాక్ అవుతున్నట్టు సమాచారం. అంతేకాదు వైసిపి నేతలు తమ అనుచరగణానికి అన్ని అనువుగా ఉన్న స్థలాలు ఇప్పించి, తమకు కాని వారికి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కేటాయించారని ఆక్షేపిస్తున్నారు. దీనికి మాత్రం ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక ఇబ్బందికర పరిస్థితులు పడుతున్నట్టు తెలుస్తోంది. అక్కడక్కడ కడుతున్న ఇళ్లు చాలా నాసిరకంగా ఉంటున్నాయని అప్పుడే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పూర్తయిన ఇళ్లల్లో అప్పుడే పెచ్చులూడిపోతున్నాయని తెలుస్తోంది. ఇళ్ల పథకం విషయంలో ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైసీపీ సర్కార్ కు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి కూడా ఎక్కువగా ఉండటంతో జగన్ సర్కార్ ఇరకాటంలో పడిందని ప్రభుత్వ పెద్దలే ఒప్పుకోవడం విశేషం.

## తాలిబన్లను తలపిస్తున్న పాలనలో పెట్టుబడులు వస్తాయా?




నీరుకొండ ప్రసాద్

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి 3,4 తేదీల్లో భారీ ఏర్పాట్లతో ప్రపంచ పెట్టుబడిదారుల సమ్మేళనానికి పెద్ద ఎత్తున ఆర్భాటం చేస్తున్నది. దాదాపు 40 దేశాల నుండి ప్రతినిధులు, దేశంలోని బడా పెట్టుబడిదారులు, కేంద్ర మంత్రులు హాజరవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగుళూర్, హైదరాబాద్‌లలో సదస్సులు పెట్టి ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమాలు నిర్వహించింది ప్రభుత్వం. కానీ అవి ఎక్కడా విజయవంతం అయిన దాఖలాలు లేవు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ దేశంలోనే ఫస్ట్ ర్యాంకులో ఉన్నామని ప్రభుత్వ పెద్దలు జబ్బలు చరుచుకుంటున్నా కానీ గత నాలుగేళ్లలో పారిశ్రామిక అభివృద్ధికి చేసిన కృషి శూన్యం అని చెప్పాలి. పారిశ్రామికాభివృద్ధికి కృషి చెయ్యకపోగా ఆ రంగంపై దండయాత్ర చేసి వున్న పరిశ్రమలను తరిమేశారు. పారిశ్రామిక వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి నేడు ఆర్భాటంగా సమ్మిట్ ప్రచారం సాగిస్తున్నారు. తాము పరిశ్రమల కోసం,రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నట్లు డ్రామాలు ఆడుతూ తమ రాజకీయ ప్రయోజనాలకు సమ్మిట్‌ను ఉపయోగించుకుంటున్నారు. విశాఖ సమ్మిట్‌కు సుమారు రూ. 250 కోట్లు ప్రజాధనం ఖర్చు కాగలదని సమాచారం. ఈ సమ్మిట్ కూడా కార్పొరేట్లకు భూములు అప్పగించి వారి దగ్గర నుండి ప్రతిఫలం పొందడానికి తప్ప కొత్తగా పరిశ్రమలు వస్తాయని ఆశించడం అత్యాసే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు అనేక రూపాల్లో రాయితీ లిస్తున్నది. భూములు, గనులు, సముద్రతీరం, విద్యుత్‌ను చౌకగా పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పోర్టులన్నింటినీ నేడు అదానికి అప్పగించి ఆంధ్రప్రదేశ్‌ను అదాని ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారు. జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రానికి ఒక్క భారీ పరిశ్రమ రాలేదు . గత నాలుగేళ్లలో వచ్చిన పరిశ్రమలు ఎన్ని? వచ్చిన పరిశ్రమలలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? పారి పోయిన పరిశ్రమలు ఎన్ని? పోయిన ఉద్యోగాలు ఎన్ని ? వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు ప్రజల ముందుంచాలి.. ఏపి విభజన చట్టంలోని ప్రత్యేక హెూదా ఆంధ్ర ప్రజల హక్కు అని ప్రతిపక్షంలో వుండగా గగ్గోలు పెట్టిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదాపై ఎందుకు నోరు మెదపడం లేదో సమాదానం చెప్పాలి. ప్రత్యేక హెూదా వస్తేనే పరిశ్రమలకు పన్నుల రాయితీలు వస్తాయని,ప్రత్యేక హెూదా లేకుండా పరిశ్రమలు రావని, పరిశ్రమలు వస్తేనే యువతకి ఉద్యోగాలు వస్తాయని జగన్ పాదయాత్రలోనూ, ప్రతి సభలోనూ, యూనివర్సిటీల్లోనూ యువతను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదా గురించి జగన్ రెడ్డి కేంద్రానికి విన్నపాలతో సరిపెట్టారు తప్ప కార్యాచరణకు మీరు చేసింది ఏమిటో రాష్ట్ర ప్రజలకు చెప్పగలరా? నేడు హెూదా లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయి? మీకు హెూదా వచ్చింది కాబట్టి రాష్ట్రానికి హెూదా అక్కరలేదా? కావునా ఈ ఒట్టి గ్లోబల్ సమ్మిట్ ఎన్నికల ముందు ప్రచార ఆర్భాటంగా ప్రజలను మభ్య పెట్టడానికి పనికి వస్తుంది తప్ప నిర్దిష్ట ఫలితాలు వచ్చే అవకాశం లేదు.

CHAITHANYA RATHAM | FRIDAY 3 MARCH 2023 

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి. అభ్యర్థులను ప్రలోభపెట్టి, బెదిరించి ఎన్నికలను ఏకపక్షం చేసుకునే ప్రయత్నం చేస్తుంది.
>
> \- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి




## జగన్‌ను నమ్మి రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయా? : అచ్చెన్నాయుడు



రాజధానే లేని రాష్ట్రానికి జగన్‌ను నమ్మి పరిశ్రమలు వస్తాయా అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా మాట్లాడుతూ నాలుగేళ్లపాటు నిద్రనటించిన జగన్ ప్రభుత్వం, ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని యువతను మభ్యపెట్టి మాయచేయడానికే విశాఖపట్నంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసిందన్నారు. జగన్ దుర్మార్గాలు, అవినీతి గురించి తెలిసినవారెవరైనా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి వస్తారా అని ఆయన ప్రశ్నించారు. "జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంపై, ప్రజలపై ప్రేమాభిమానా లుంటే, వారికి అబద్ధాలు చెప్పి, మోసగించి అధికారంలోకి వచ్చేవాడుకాదు. చంద్రబాబునాయుడి హాయాంలో మా ప్రభుత్వం విశాఖపట్నంలో మూడుసార్లు పారిశ్రామిక సదస్సులు నిర్వహించి, విరివిగా రూ.16లక్షలకోట్ల పెట్టుబడులు ఆకర్షించి వాటికి సంబంధించి ఎం.వో.యూలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. నాలుగేళ్లపాలనలో తన అవినీతి, ధనదాహంతో రాష్ట్ర పారిశ్రామికరంగాన్ని సర్వనాశనం చేసిన జగన్, విశాఖపట్నంలో జరిగే సదస్సులో చెంపలేసుకొని పారిశ్రామికవేత్తల్ని, యువతను క్షమాపణ కోరాలన్నారు. టీడీపీ ప్రభుత్వం పారిశ్రామిక సదస్సుల్లో ఒప్పందాలు మాత్రమే చేసుకోకుండా, అనేక ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు శంఖుస్థాపనలు కూడా చేయడం జరిగిందన్నారు. విశాఖ పట్నంలో ఏర్పాటుకావాల్సిన మెట్రోరైల్ ప్రాజెక్ట్, అక్కడ ఉన్న స్టీల్ ప్లాంట్ ఏమయ్యాయో జగన్ కు తెలియదా? అని ప్రశ్నించారు. కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఈ ముఖ్యమంత్రి మూడుసార్లు శంఖుస్థాపనలు చేశాడు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమలన్నీ పొరుగురాష్ట్రాలబాట పట్టాయన్నారు. అనేకమంది పారిశ్రామికవేత్తలు జగన్ అవినీతి, దుర్మార్గాల దెబ్బకు బెంబేలెత్తిపోయి, రాష్ట్రం విడిచిపోయారన్నారు. రాష్ట్రానికి జరగాల్సిన నష్టం, యువతకు కలగాల్సిన నష్టం కలిగాక, నాలుగేళ్ల తర్వాత జగన్ నింపాదిగా విశాఖలో పారిశ్రామికసదస్సు పేరుతో ప్రజల్ని, యువతను మో సగించడానికి సిద్ధమయ్యాడని మండిపడ్డారు. ప్రత్యేకహోదా తెస్తాను..పరిశ్రమలు వద్దన్నా రాష్ట్రానికి వస్తాయని ప్రతిపక్షనేత హెూదాలో ఊదరగొట్టిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేకహోదాకోసం ఏం చేశాడో రాష్ట్రయువతకు సమాధానం చెప్పాలన్నారు. రేపు విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్ లోముందు రాష్ట్రానికి, ఏపీ యువతకు తానుచేసిన అన్యాయంపై జగన్ చెంపలేసుకొని, తరువాత తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేపు విశాఖకు వచ్చే పారిశ్రామికవేత్తలు ఎవరో, ఎలాంటి వారు ఈప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటారో అందరూ చూస్తారు. ఊరికే నల్లకోట్లు వేసుకొని ఉత్తు త్తి ఎం.వో.యూలు చేసుకోవడంకాదు. పరిశ్రమలన్నీ గ్రౌండ్ అయ్యి, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తే అప్పుడు లెక్కలోకి వచ్చినట్టు అన్నారు. పారిశ్రామికవేత్తలకు కావాల్సింది పాలకులపై నమ్మకం... ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకులు కాదు. దావోస్ ఎందుకు వెళ్లలేదంటే ఒకమంత్రి చలి అంటాడు.. ఫార్ములా వన్ రేస్ హైదరాబాద్ లో జరిగితే, అక్కడ రాష్ట్రం పరువుతీసేలా కోడి..గుడ్డు కథచెప్పాడన్నారు. అలాంటి మంత్రులు, ఇలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రిని చూసి రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు వస్తారా? అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతుంటే, టీడీపీ ప్రభుత్వం మొదలుపెట్టిన ఇళ్లను పూర్తిచేయలేకపోయిన అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తాడా? ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు, రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి ఎక్కడా సంబంధంలేదు. ప్రభుత్వంపై, పాలకులపై నమ్మకం ఉంటేనే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వచ్చి, పెట్టుబడులు పెడతారు. చిత్తశుద్ధి లేని శివపూజలు ఎన్నిచేసినా ఉపయోగంలేదని జగన్ గుర్తించాలి." అని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

## రాజధానే లేనప్పుడు పెట్టుబడిదారులకు నమ్మకం ఎలా?: గంటా



రేపటి నుంచి విశాఖ వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనున్న నేపథ్యంలో సీఎం జగన్‌కు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు లేఖ రాశారు. పెట్టుబడుల సదస్సుకు ముందు కొన్ని ప్రశ్నలను సీఎంకు ఆయన సంధించారు. రాష్ట్రానికి రాజధానే లేనప్పుడు పెట్టుబడిదారులకు నమ్మకం ఎలా వస్తుందని గంటా ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి 'లులు', 'అమర్‌రాజా' వంటి సంస్థలను వెళ్లగొట్టామని చెప్తారా? అని వ్యంగ్యంగా ఆయన వ్యాఖ్యానించారు. అదానీ డేటా సెంటర్‌కు గతంలోనే శంకుస్థాపన జరిగినప్పటికీ ఇంకా ఎందుకు ప్రారంభించడం లేదని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. అదే కంపెనీకి మళ్లీ భూమి కేటాయించడం వెనుక ఆంతర్యమేంటని నిలదీశారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలే ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. పెట్టుబడుల సదస్సు పేరుతో హడావుడి వెనుక కారణాలేంటో ప్రజలకు వివరించాలన్నారు.

## రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన జగన్: దేవినేని



ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చివేశారని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఒంగోలులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపించుకోవాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, పార్టీ నేతలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచక పరిస్థితిని విద్యా వంతులకు మార్చే అవకాశమొచ్చిందన్నారు. ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చివేశారని విమర్శించారు. విద్యావంతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేకుండా చేశారని, అన్ని వర్గాల వారికి అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల విజయంపై రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని ప్రభావితం చేస్తుందన్నారు.

## అధికార పార్టీ నాయకులకు ఎలక్షన్ కోడ్ వర్తించదా: సవితమ్మ



పెనుకొండలో అధికార వైసిపి పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి సవితమ్మ ప్రశ్నించారు. పెనుకొండ పట్టణంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ సన్మాన సభకు సంబంధించిన ఫ్లెక్సీలు పెనుకొండలో వెలిసాయి. దీంతో సన్మాన సభ ఫ్లెక్సీలను సవితమ్మ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక స్వగృహం వద్ద మీడియాతో సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని అయితే పెనుకొండలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందా లేదా అని ఆమె ప్రశ్నించారు. టిడిపికి చెందిన ఫ్లెక్సీలను రాష్ట్రవ్యాప్తంగా అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. పెనుకొండ పట్టణంలో అన్న క్యాంటీన్ కొనసాగించడం జరుగుతుందని అయితే వాహనంపై చంద్రబాబు ఇతర టీడీపీ నాయకులు ఫోటోలు ఉండడంతో వాహనం పెట్టకూడదని అధికారులు సూచించారని అయితే పెనుకొండలో ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందని ఇది ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు.









ఇటీవల స్వర్గస్తులైన సినీ నటుడు నందమూరి తారకరత్న దశదినఖర్మ కార్యక్రమం హైదరాబాదులో జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరై తారకరత్న కుటుంబసభ్యులను పరామర్శించారు. తారకరత్నకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమానికి బాలకృష్ణతో పాటు నందమూరి కుటుంబసభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రముఖులు హాజరయ్యారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

గత మూడు నెలలుగా విడుదలైన సమీక్షలన్నీ బీజేపీకి అనుకూలంగా ఉన్నాయి. తమ పార్టీ స్పష్టమైన మెజార్టీ కంటే అధిక స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయం. పాతమైసూరు జిల్లాలోనూ సంచలన విజయాలను నమోదుచేస్తాం. - ఆర్ అశోక్, కర్ణాటక రెవెన్యూ శాఖామంత్రి



# బీజేపీ ధాటికి అంతా కకావికలం

## ఈశాన్యమంతా విరబూసిన కమలం

గత నెలలో జరిగిన ఈశాన్య భారతంలోని మూడు రాష్ట్రాల్లో త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ స్పష్ట మైన మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశలో ఉంది. మేఘాల యలో ప్రాంతీయపార్టీ సంగ్మాకు చెందిన ప్రాంతీయపార్టీ అత్యధిక స్థానాలు సంపా దించింది. అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సంగ్మాకు మరో రెండు స్థానాలవసరం. అయితే, అక్కడ కూడా బీజేపీ మద్దతుతో సంగ్మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఇక ఈశాన్య మంతా బీజేపీ చేతిలోకి వచ్చేసినట్లే కాగలదు. ఇప్పటికే అసోంలో బీజేపీ అధికారంలో ఉంది. అసలు హిందుత్వ పార్టీగా విపక్షాలు ఎంత ప్రచారం చేసినా, ప్రజలు బీజేపీనే ఎన్నుకుంటున్నా రంటే విపక్షాలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిం దని అర్థమవుతోంది. ఈశాన్య భారతంలో ఎక్కువగా గిరిజనులు, క్రైస్తవులు ఉన్నా వారు గంపగుత్తగా బీజేపీనే సమర్థమైన పార్టీగా భావించారు. త్రిపురలో మొత్తం 60 స్థానాలకు 32 చోట్ల విజయం సాధించి అధికారాన్ని బీజేపీ నిలబెట్టు కుంది. 2018 ఎన్నికల్లో కూడా అనూహ్య విజయాన్ని సాధించి వామపక్షాల కంచు కోటను బద్దలు కొట్టింది. నాగాలాండ్ లోనూ 60కి 37 గెలుచుకుని రాజకీయ పండితుల్నే ఆశ్చర్యపరిచింది. నాగాలాండ్ లో, ఎన్నికలకు ముందు నేషనలిస్ట్ డెమో క్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డిపిపి) నేతృ త్వంలోని పాలక కూటమిలో బిజెపి జూని యర్ భాగస్వామిగా ఉంది. రాష్ట్రంలో ఎన్‌డిపిపి గెలుస్తోందని, బీజేపీ వ్యక్తిగతంగా లాభాలు గడిస్తున్నదని ట్రెండ్‌లు చూపించాయి.



మేఘాలయలోనూ బీజేపీ పాలకపక్షంలో జూనియర్ భాగస్వామే! అధికార నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) తో విడిపోయింది. ఇద్దరూ వ్యక్తిగతంగా బాగా పనిచేశారు. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వారు కలిసి వచ్చే అవకాశాలున్నాయి. నిజానికి కాషాయ పార్టీ ఈసారి మెరుగ్గా రాణిస్తున్నట్లు కనిపించింది. బీజేపీ పనితీరు ఈ మూడు రాష్ట్రాలకే పరిమితం కాదు. ఇటీవలి సంవత్సరాల్లో అసోం నుంచి అరుణాచల్ ప్రదేశ్, అక్కడి నుంచి మణిపూర్ వరకు ఈ ప్రాంతంలో పార్టీ అద్భుతమైన పని తీరును కనబరిచింది. 2016లో అస్సాం ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేసి 15 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు తెరపడింది. అదే యేడాది ముఖ్యమంత్రి పెమా ఖండూ కాంగ్రెస్‌వాది. ఆయన పార్టీ మారడంతో బీజేపీ అరుణాచల్ ప్రదేశ్‌కు చేరుకుంది. 2017లో మణిపూర్‌లోను, 2018లో త్రిపురలోను, మేఘాలయ, నాగాలాండ్‌ల్లో సంకీర్ణాల్లో భాగస్వామిగా బీజేపీ ఉంది.

## ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసులో మద్యం వ్యాపారి అరెస్టు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలతో ఇండోస్పిరిట్ సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, మద్యం వ్యాపారి అమన్‌దీప్ ధాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. ధాల్‌ను ప్రశ్నించిన తర్వాత మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల ప్రకారం మంగళవారం కస్టడీలోకి తీసుకున్నట్లు వారు తెలిపారు.

## ఆదాయంలో ముందు బిజేపి, తరువాత టీఎంసీ

గుర్తింపు పొందిన ఎనిమిది జాతీయ పార్టీలు 2021-22 ఆర్థిక సంవత్సరం లో భారతదేశం నలుమూలల నుంచి సేకరించిన మొత్తం 3289.34 కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రకటించాయి. అందులో సగానికి పైగా బీజేపీ ఖాతాలోనే ఉందని ఎన్నికల సంస్కరణల కోసం పనిచేస్తున్న ఒక ప్రముఖ ఎన్జీఓ తెలిపింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెండో అత్యధిక ఆదాయం 545.745 కోట్లుగా ప్రకటించింది, ఇది ఎనిమిది జాతీయ పార్టీల మొత్తం ఆదాయంలో 16.59 శాతంగా ఉంది, ఎన్నికల కమిషన్‌తో పార్టీలు పంచుకున్న పత్రాలను ఉటంకిస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏఎఫ్‌డీ) తెలిపింది. 2021-22లో బీజేపీ మొత్తం ఆదాయాన్ని 1917.12 కోట్ల రూపాయలు గా ప్రకటించింది. 854.467 కోట్లు లేదా అందులో 44.57 శాతం ఖర్చు చేసింది. కాంగ్రెస్ మొత్తం ఆదాయం 541.275 కోట్లు కాగా, అది 400. 414 కోట్లు లేదా దాని ఆదాయంలో 73.98 శాతం ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం జాతీయ హోదా ఇచ్చిన ఎనిమిది పార్టీల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సీ), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ), కమ్యూనిస్ట్ పార్టీ ఉన్నాయి.

## మహారాష్ట్ర ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

మహారాష్ట్రలో పాలక సంకీర్ణపక్షమైన బీజేపీకి ఉప ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. కస్బాపేట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) అభ్యర్థి రవీంద్ర ధంగేకర్ ప్రత్యర్థి బీజేపీకి చెందిన రసానేపై 11 వేల ఓట్లకుపైగా మెజారిటీతో విజయం సాధించారు. గతంలో ఐదుసార్లు ధంగేకర్ కార్పొరేటర్‌గా పనిచేశారు.

## శాంతి ప్రక్రియకు భారత్ చేయూత : మోదీ



చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాన్ని పరిష్కరించుకోవచ్చని, శాంతి ప్రక్రియకు సహకరించేందుకు భారత్ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో కలిసి ప్రధాని మోదీ గురువారం సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ శాంతి ప్రక్రియకు సహకరించేందుకు భారత్ పూర్తిగా సిద్ధంగా ఉందని అన్నారు. ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైనప్పటి నుంచి ఈ వివాదాన్ని చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవచ్చని భారతదేశం స్పష్టం చేసిందని మోదీ అన్నారు. ఏ శాంతి ప్రక్రియకైనా సహకరించడానికి భారతదేశం పూర్తిగా సిద్ధంగా ఉందని చెప్పారు.

## నాగాలాండ్‌లో తొలి మహిళా ఎమ్మెల్యే హేకానీ జఖాలు

నాగాలాండ్ అసెంబ్లీకి ఎన్నికైన మొదటి మహిళగా ఎన్‌డిపిపికి చెందిన జఖాలు చరిత్ర సృష్టించారు. ఇటీవల నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో దిమాపూర్-xxx నియోజకవర్గం నుంచి ఆమె విజేతగా నిలిచారు.

## ఈసీ ఎంపిక కోసం ప్యానెల్ : సుప్రీంకోర్టు

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలను కార్య నిర్వాహక జోక్యం లేకుండా నిరోధిస్తూ గురువారం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలకతీర్పు వెలువ రించింది. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన త్రిసభ్య ప్యానెల్ సలహా మేరకు రాష్ట్రపతి వారి నియామకాలు చేపడ తారని సుప్రీంకోర్టు గురువారం తీర్పు నిచ్చింది. జస్టిస్ కే ఎం జోసెఫ్ నేతృ త్వంలోని ఐదుగురు న్యాయమూ ర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పులో ఈ అంశంపై పార్లమెంటు చట్టం చేసే వరకు ఈ ప్రమాణం మందిదని పేర్కొ ంది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేకుంటే, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిష నర్లను నియమించే కమిటీలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఉంటారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల కమిష నర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియం తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం తన తీర్పును వెలువరిం చింది. ఐదుగురు సభ్యుల ధర్మాసనం లో జస్టిస్ జోసెఫ్‌తో పాటు జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రాయ్ జస్టిస్ సిటి రవికుమార్ కూడా ఉన్నారు. ధర్మా సనం ఎన్నికల ప్రక్రియలో స్వచ్ఛతను నొక్కి చెప్పింది. ప్రజాస్వామ్యం అంతర్గతంగా ప్రజల అభీష్టంతో ముడిపడి ఉందని పేర్కొంది.

## అదానీపై విచారణకు నిపుణుల కమిటీ : సుప్రీం

అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదికను పరిశీలించడానికి ఐదుగురు సభ్యుల నిపుణుల కమిటీని సుప్రీంకోర్టు గురువారం ఏర్పాటు చేసింది. దీనిని రిటైర్డ్ ఎస్సీ జడ్జి పర్యవేక్షించాలి. నిపుణుల కమిటీ సభ్యులుగా ఎస్‌బీఐ మాజీ చైర్మన్ ఓపీ భట్, జస్టిస్ జేపీ దేవధర్ (రిటైర్డ్), వెటరన్ బ్యాంకర్ కేవీ కామత్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నాదన్ నీలేకని, న్యాయవాది సోమశేఖర్ సుందరేశన్‌లను నియమించింది. దీనిని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎ.ఎం. సప్రే.అదానీ గ్రూప్ షేర్లలో హఠాత్తుగా పతనానికి దారితీసిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక నేపథ్యంలో పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షించే చర్యలను సూచించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎఎం సప్రే నేతృత్వంలో నిపుణుల కమిటీని గురువారం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం సెబీ సెక్షన్ 19ని ఉల్లంఘించినట్లయితే ప్రస్తుత చట్టాలకు విరుద్ధంగా స్టాక్ ధరలలో ఏదైనా అవకతవకలు జరిగితే దర్యాప్తు చేయాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీని ఆదేశించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

' జెనీవా చర్చాగోష్ఠిలో ముందస్తు అనుమతితో ఎవరైనా వచ్చి మాట్లాడొచ్చు. పలు సమస్యలు, ఇతివృత్తాలపై వెలువడే భిన్నాభిప్రాయాలతో కూడిన ముసాయిదా అది. ఐరాసలో కైలాస దేశ శాశ్వత మహిళా రాయబారిగా చెప్పుకున్న విజయప్రియ నిత్యానంద అభిప్రాయాలను పట్టించుకోబోం'

– వాల్కేర్ టర్క్, ఐరాస మానవహక్కుల హై కమిషనర్



# ఎన్ఆర్ఐ టిడిపి తోడ్పాటుతో 17 మందికి ఉద్యోగాలు



చంద్రబాబు నాయుడు విజనరీ లో తెలుగుదేశం అనుబంధ విభాగమైన ఎన్నారై టీడిపి సెల్ ద్వారా నిర్వహిస్తున్న ఎంపవర్మెంట్ సెంటర్లో శిక్షణ పొందిన 17 మంది డిగ్రీ చదువుకున్న వారికి మంగళగిరిలోనే ఇటీవల ప్రారంభమైన స్టార్ట్ అప్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించడం జరిగింది. గత నెలలో ఇదే విధంగా శిక్షణ పొందిన 25 మంది ఆ కంపెనీలో ఉద్యోగాలు చేస్తుండగా వారికి అదనంగా ఈ17 మంది ని కూడా తీసుకోవడం జరిగింది. దీంతో ఆ సంస్థలో మొత్తం 42 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నారై టీడీపీ సెల్ అధినేత డా. రవి వేమూరి మాట్లాడుతూ..ఎన్నారై టీడిపి సెల్ ద్వారా ఎన్నో రకాల ట్రైనింగ్లు ఇవ్వడం దాని తర్వాత ఉద్యోగాలు కూడా కల్పించడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పిల్లలను ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఉపయోగించుకొని వారి పిల్లలను మంచి ఉద్యోగాలలో స్థిరపడే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ ఎంపవర్మెంట్ సెంటర్ నిర్వహిస్తున్న ట్రైనింగ్స్ లను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

**ప్రస్తుతం జరుగుతున్న ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు...**

1. ఐటీఐ డిప్లమా చదువుకున్న వారికి ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ లో శిక్షణ. శిక్షణ పొందిన తర్వాత గల్ఫ్ దేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పన.
2. బీఏ, బీకాం, బీఎస్సీ మొదలైన డిగ్రీలలో ఉత్తీర్ణులు అయిన వారికి మంగళగిరిలోనే వివిధ స్టార్టప్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు. ప్రస్తుతం 150 పోస్ట్ లకు పైగా



అభ్యర్థులు అవసరం.
3. సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ లో శిక్షణ. పైథాన్, జావా, డాటా ఎనలిటిక్స్ పై శిక్షణ జరుగుతుంది. వీరికి అమెరికాలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ లు ఇండియాలో స్థాపించిన కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ సెల్ ద్వారా నిర్వహించే ట్రైనింగ్ మరియు ఉద్యోగాలు కావలసినవారు www.nritdp.com ద్వారా గాని లేదా నేరుగా పార్టీ సెంట్రల్ ఆఫీస్ కైనా వచ్చి సంప్రదించవచ్చు.

## తైవాన్‌కు అమెరికా ఎఫ్-16 జెట్ల విక్రయం

వాషింగ్టన్ – తైవాన్‌కు 619 మిలియన్ డాలర్ల ఎఫ్-16 యుద్ధ విమానాలు సహా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా ఆమోదం తెలిపిందని పెంటగాన్ బుధవారం ప్రకటించింది. ఈ ప్యాకేజీలో 100 ఏజీఎం 88బి హై-స్పీడ్ యాంటీ-రేడియేషన్ మిస్సైల్స్ (హెచ్‌ఏఆర్ఎం), 200 ఏఐఎం 120సి-8 అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ ఎయిర్-టు-ఎయిర్ మిస్సైల్స్ (ఏఎమ్ఆర్ఏఏఎమ్), శిక్షణ కోసం లాంచర్లు, డమ్మీ మిస్సైల్స్ ఉన్నాయి.ఈ విక్రయం తైవాన్‌కు "తన గగనతల రక్షణ, ప్రాంతీయ భద్రత, యునైటెడ్ స్టేట్స్‌తో పరస్పర చర్య అందించే సామర్థ్యాన్ని" పెంచుతుందని పేర్కొంది. తైవాన్ ఏడు దశాబ్దాలుగా స్వయం పాలనలో ఉంది. కానీ బీజింగ్ దానిని తిరుగుబాటు ప్రావిన్స్‌గా పరిగణిస్తుంది.

## భారత్‌తో ఆర్థిక సాంకేతిక బంధానికి బ్రిటన్ టెక్ ఎన్వాయ్

లండన్ – భారత్ మరింత స్థిరమైన ఆర్థిక, సాంకేతిక బంధాన్ని పెంపొందించుకునేందుకు సాంకేతిక రాయబారిని (టెక్ ఎన్వాయ్) నియమించాలని బ్రిటన్ యోచిస్తోంది. ఈ విషయంపై బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ తన న్యూఢిల్లీ పర్యటనను వినియోగించుకుంటారని లండన్ అధికారులు తెలిపారు. టెక్ రాయబారి నియామకంతో రెండు దేశాల మధ్య సరికొత్త బంధం ఏర్పడుతుందని బ్రిటన్ ఆశిస్తోంది. గతంలో అంటే 2020లో అమెరికాలో ఇలాగే టెక్ రాయబారిని బ్రిటన్ నియమించింది. ప్రస్తుతం ఆ కార్యాలయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి పనిచేస్తోంది. ఆ తరవాత టెక్‌రాయబారిని బ్రిటన్ నియమించడం ఇది రెండోసారి. ఈ అంశంపై భారత విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జై శంకర్‌తో బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ చర్చలు జరుపుతారని లండన్‌లో అధికారులు తెలిపారు. జేమ్స్ ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో 'యంగ్ ప్రొఫెషనల్స్ స్కీమ్‌ను ప్రారంభించేందుకు భారత్‌కు వస్తున్నారు. ఇది ప్రతి సంవత్సరం 3,000 మంది బ్రిటీష్ మరియు 3,000 మంది భారతీయులు రెండు సంవత్సరాల వరకు ఒకరి దేశంలో మరొకరు నివసించడానికి మరియు పని చేయడానికి అనుమతిస్తుంది.

## టెర్రరిస్టుల స్థావరాలున్న పాక్‌కు సాయం అనర్థదాయకం: హేలీ



పాకిస్థాన్ కనీసం డజను ఉగ్రవాద సంస్థలకు నిలయమని, అమెరికా నుంచి ఎలాంటి సాయం అందకూడదని, అమెరికా ప్రత్యర్థులపై తన దాడిని మరింత ఉధృతం చేసిందని భారత-అమెరికన్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి నిక్కీ హేలీ అన్నారు. 51 ఏళ్ల సౌత్ కరోలినా గవర్నర్, ఐక్యరాజ్యసమితిలో అమెరికా మాజీ రాయబారిగా పనిచేశారు. గత నెలలో ఆమె 2024 అధ్యక్ష బిడ్‌ను అధికారికంగా ప్రారంభించారు. పాకిస్థాన్ కనీసం డజను ఉగ్రవాద సంస్థలకు నిలయమని, 'కట్ ఎవ్విరి సెంట్' అని ఆమె ట్వీట్ చేశారు. గత కొన్ని రోజులుగా, హేలీ అమెరికా విదేశాంగ విధానంపై మాట్లాడుతూ, చైనా, రష్యా స్నేహితులు, వారి మిత్రదేశాలకు అమెరికా ఎటువంటి ఆర్థిక సహాయం చేయకూడదని నొక్కి చెబుతున్నారు. ఆదివారం నాడు, న్యూయార్క్ పోస్ట్‌లో హేలీ ఓప్-ఎడ్‌లో అధికారంలోకి వస్తే, అమెరికాను ద్వేషించే చైనా, పాకిస్థాన్ వంటి దేశాలకు విదేశీ సహాయాన్ని నిలిపివేస్తానని రాశారు. ఆదివారం ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, అమెరికాకు రెండు శత్రువులైన రష్యా, చైనాల స్నేహితులు, అనుచరులుగా ఉన్న దేశాలకు యుఎస్ విదేశీ సహాయాన్ని తగ్గించుకుంటానని ఆమె తన వాగ్దానాన్ని పునరావృతం చేశారు.

## ఇద్దరు భారతీయ చొరబాటుదారులతో పాటు ఐదుగురు అరెస్టు

కెనడా నుంచి పడవలో అక్రమంగా దేశంలోకి ప్రవేశించినందుకు అమెరికా సరిహద్దు అధికారులు అరెస్టు చేసిన ఐదుగురిలో ఇద్దరు భారతీయులు కూడా ఉన్నారు. అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రంలోని అల్గోనాక్ సమీపంలో స్మగ్లింగ్ ప్రయత్నంలో డెట్రాయిట్ సెక్టార్‌కు చెందిన యుఎస్ బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు ఐదుగురు విదేశీయులను అరెస్టు చేసినట్లు యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఫిబ్రవరి 20వ తేదీ అర్ధరాత్రి రిమోట్ వీడియో నిఘా వ్యవస్థను పర్యవేక్షిస్తున్న బోర్డర్ పెట్రోల్ డిస్పాచర్‌లు సెయింట్ క్లెయిర్ నదిపై ఉన్న ఓడను అంతర్జాతీయ సరిహద్దును దాటిందని గమనించారని, వెంటనే ఆ ప్రాంతంలోని ఏజెంట్లను సంప్రదించారని పేర్కొంది. ఏజెంట్లు ఆ ప్రాంతానికి స్పందించారు. కెనడా నుంచి సరిహద్దు దాటినట్లు బోటులో ఉన్న ఐదుగురు వ్యక్తులు అంగీకరించారు.

## కర్తార్‌పూర్ కారిడార్‌కు రాయబారి నియామకం

ఇస్లామాబాద్ – ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిక్కు యాత్రికులను ఆకర్షించే ప్రయత్నాల్లో భాగంగా కర్తార్‌పూర్ కారిడార్‌కు సర్దార్ రమేశ్ సింగ్ అరోరాను అంబాసిడర్‌గా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నియమించినట్లు ప్రభుత్వ నోటిఫికేషన్ బుధవారం వెల్లడించింది. ప్రముఖ సిక్కు నాయకుడు ఈ పదవిలో గౌరవ హోదాలో పనిచేస్తారని నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## ఇరాన్ నుంచి ఇద్దరు జర్మనీ దౌత్యవేత్తల వెలి

తన అంతర్గత వ్యవహారాల్లో బెర్లిన్ జోక్యం చేసుకున్నందుకు ఇద్దరు జర్మన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లు ఇరాన్ బుధవారం తెలిపింది. ఇరాన్-జర్మన్ ద్వంద్వ పౌరుడు , ఘోరమైన దాడులకు సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతిపక్ష వ్యక్తి జంషీద్ శర్మద్‌కు మరణశిక్ష విధించినందుకు జర్మనీ ఇద్దరు ఇరాన్ దౌత్యవేత్తలను బహిష్కరించిన వారం తర్వాత ఈ చర్య వచ్చింది. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించకుండా, 'మితిమీరిన' డిమాండ్లపై జర్మన్ రాయబారిని కూడా పిలిపించింది. ఇరాన్ తాజా చర్య 'పూర్తిగా అన్యాయమైన'దని జర్మనీ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. తమ (పూర్వపు) బహిష్కరణలతో జర్మన్ పౌరుడు జంషీద్ శర్మాద్‌కు వ్యతిరేకంగా మరణశిక్ష విధించడం ద్వారా హక్కుల ఉల్లంఘనపై జర్మన్ ప్రభుత్వం తగిన విధంగా స్పందించిందని అది ఒక ప్రకటనలో పేర్కొంది.

టెలిగ్రామ్ వినియోగదారులను ఆకర్షించడానికి వాట్సాప్ కంటె ఆకర్షణీయమైన ఫీచర్లను అందిస్తోంది. మెసేజ్ పంపిన తర్వాత కూడా ఎడిట్ చేసుకునే ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

# సైబర్ దొంగలతో జాగ్రత్త.. ఆదమరిస్తే ఖాతాలు ఖాళీ

సైబర్ స్టాకింగ్ అంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా మరొక వ్యక్తిని పదేపదే వేధించడం. సోషల్ మీడియా వికృతకోణం సైబర్ స్టాకింగ్. ఈ మధ్య ఇలాంటి కేసులు బాగా నమోదవుతున్నాయి. నెటిజెన్ల బలాలు, బలహీనతలు తెలుసుకొని, అందుకు తగినట్టుగా ఎరను సిద్ధం చేసి, అదునుచూసి ఆగం చేస్తున్నారు సైబర్ దొంగలు. సోషల్ మీడియాలో ఉన్నవారిని పదేపదే ట్రాక్ చేయడం, టార్గెట్ చేసుకున్న వ్యక్తికి అన్‌వాంటెడ్ కాల్స్, మెసేజ్‌లు చేయడం, మెసెంజర్ల నుంచి వాయిస్ మెసేజ్‌లు పంపడం, నిఘా పెట్టడం, వెబ్‌క్యామ్‌లు, ఫోన్ కెమెరాలు హైజాక్ చేయడం, జియోట్యాగింగ్ పేరుతో మన లొకేషన్ ట్రాక్ చేయడం, సోషల్ మీడియా ఖాతాలను రహస్యంగా పర్యవేక్షించడం, ఆ వ్యక్తి పేరున కొత్త ఖాతాలు తెరిచి, అందమైన అమ్మాయిల ఫొటోలతో రిక్వెస్ట్‌లు పంపడం, డబ్బు వసూలు చేయడం.. ఇలాంటి చీకటి పనులన్నీ 'సైబర్ స్టాకింగ్' కిందికే వస్తాయి. ఈ అంశాలకు సంబంధించి మీకు ఎక్కడ ఏ అనుమానం కలిగినా జాగ్రత్తపడాలి. కనీసం అప్పటినుంచైనా ప్రతి సమాచారాన్నీ లోతుగా పరిశీలించిన తర్వాతే పోస్ట్ చేయాలి. బయోడేటాను వెంటనే మార్చుకోవాలి. ఫేస్‌బుక్ లాంటి వేదికల్లో తెలిసిన వారికి మాత్రమే ట్యాగ్ చేసేందుకు అనుమతి ఇవ్వండి. మీరు ప్రైవేట్‌గా ఉపయోగించే కంప్యూటర్, ల్యాప్‌టాప్, ఫోన్‌లో ఉన్న అన్ని అకౌంట్ల నుంచీ లాగాఫ్ అవ్వండి.
అన్ని పాస్‌వర్డ్స్ మార్చేయండి. స్ట్రాంగ్‌గా ఉండే కొత్త పాస్‌వర్డ్‌లు ఎంచుకోండి. సోషల్ మీడియా కోసం పబ్లిక్, షేర్డ్ కంప్యూటర్లను ఉపయోగించొద్దు. మీ ఫోన్, ల్యాప్‌టాప్, పీసీలో థర్డ్‌పార్టీ యాప్స్‌ను తొలగించండి. మీతో ఆన్‌లైన్ వేదికగా పరిచయాలు పెంచుకోవాలనుకునే వారి ఐడీలను 'గూగుల్ రివర్స్ ఇమేజ్'తో సరి చూసుకోండి. వాయిస్‌చాట్‌కు బదులుగా మెసెంజర్ వీడియో చాట్ ఉపయోగించండి. మెయిల్ పాస్‌వర్డ్ మార్చడం కూడా మర్చిపోవద్దు. ఏవైనా యాప్‌లను డౌన్‌లోడ్ చేసేందుకు గూగుల్ ప్లే, ఆపిల్ యాప్‌స్టోర్‌లను మాత్రమే ఉపయోగించండి. పబ్లిక్ వైఫైలకు దూరంగా ఉండండి.



హెచ్చరిక



## సైబర్ స్టాకింగ్ వేధింపులా?

సైబర్ స్టాకింగ్ వేధింపులకు గురవుతుంటే మీ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసుకోండి. స్పై వేర్ నుంచి కాపాడుకునేందుకు సదరు ఫోన్/ల్యాప్‌టాప్‌ను పోలీసులకు అప్పగించండి. లేదా భద్రతా నిపుణులతో చెక్ చేయించండి. మీ సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా సేకరించండి.
అనుమానాస్పద ఖాతాలను బ్లాక్ చేయండి. అవసరమైతే రిపోర్ట్ చేయండి. మీ వెబ్‌క్యామ్‌ను ఎప్పుడూ ఆఫ్ చేసుకోండి. అవసరమైతే ఏదైనా వస్తువుతో కవర్ చేయండి. మీ స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇతర గ్యాడ్జెట్స్‌లో యాంటీ-వైరస్, యాంటీ-మాల్వేర్ సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేసుకోండి. అయినా, మీ సమస్య పరిష్కారం కాకపోతే, వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ https://www.cybercrime.gov.in/లో ఫిర్యాదు చేయండి. లేదంటే జాతీయ టోల్-ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయండి.

## గాడ్జెట్స్



ఆసుస్ జెన్‌బుక్ 17 ఫోల్డ్ ఓఎల్ఈడి అనేది ప్రపంచంలోనే అతిపెద్ద డిస్‌ప్లే ల్యాప్‌టాప్. జెన్‌బుక్ 17 ఫోల్డ్ ఓఎల్ఈడితో 17.3 అంగుళాల స్క్రీన్ అంతేకాకుండా ఇంటెల్ ఈవో సర్టిఫికేషన్ కూడా ఉంది.




కెనాన్ వినియోగదారుల కోసం మిర్రర్ లెస్ కెమెరాగా EOS M50ని లాంచ్ చేసింది. మరియు తన M సిరిస్‌లో వస్తున్న మొదటి 4k వీడియో రికార్డింగ్ కెమెరాగా పేర్కొంది.

Portable Speaker On Amazon ఇవి మీ సంగీత అనుభవాన్ని రెట్టింపు చేస్తాయి. వీటితో మీరు మీకు ఇష్టమైన పాటలను ఎక్కడైనా వినవచ్చు, ఇవి చిన్న పరిమాణంలో లభిస్తుండడంతో ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లవచ్చు, ఇవి మీ మూడ్‌ను మార్చుతాయి. అధిక అవుట్‌పుట్‌తో ధ్వనిని అందిస్తాయి.




అమెజాన్ వన్‌ప్లస్ 10ఆర్ స్మార్ట్‌ఫోన్‌ను భారీ తగ్గింపు ధరకు కస్టమర్లు సొంతం చేసుకోవచ్చు. ఈ 5జీ ఫోన్‌పై ఈకామర్స్ దిగ్గజం హాట్ డీల్‌ను అందిస్తోంది. రూ 38,999 ప్రారంభ ధరకు వన్‌ప్లస్ 10ఆర్ లాంఛ్ అవగా సేల్‌లో రూ.6000 డిస్కౌంట్ లభిస్తోంది. మరియు, ఇది స్నాప్‌డ్రాగన్ 821 SoC ద్వారా కూడా శక్తిని పొందుతుంది. ఇది క్విక్ ఛార్జ్ 3.0తో 8,200mAh బ్యాటరీని ప్యాక్ చేస్తుంది.






లావా బ్లేజ్ 5జి ధర రూ. 10,999 అయితే లాంచింగ్ ఆఫర్ కింద రూ. 9,999కి కొనుగోలు చేసే అవకాశం అందిస్తుంది. గ్లాస్ బ్లూ, గ్లాస్ గ్రీన్ కలర్స్‌లో అందించారు.



వాచీలు సాధారణంగా ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో వస్తాయి. మీరు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు ఉత్పత్తి వివరణ నుండి ఖచ్చితమైన సమయాన్ని తెలుసుకోవచ్చు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



నా తొలి సినిమా 'రోర్' లోని కొన్ని సన్నివేశాలు బంగ్లాదేశ్‌లో చిత్రీకరించారు. అక్కడ సీన్‌లో నటిస్తోన్న నటుడు నాతో అసభ్యంగా ప్రవర్తించాడు. నాకు కోపం వచ్చింది. వెంటనే ఆతడి చెంప పగలగొట్టాను. దీంతో అతడు కూడా నాపై చేయిచేసుకున్నాడు. – నోరా ఫతేహి



3

హీరో మనోజ్ మార్చి 3న నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నాడు. భూమా మౌనికారెడ్డి వివాహమాడబోతున్నాడు



## ఎర్ర చీరలో దివి.. ఎన్ని సొగసులో

తెలుగు బిగ్ బాస్ సీజన్ 4తో పాపులర్ అయిన సొట్ట బుగ్గల సుందరి దివి.. ఆ తర్వాత మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. సినిమాల్లో కూడా నటిస్తూ జోరు చూపిస్తోంది. రీసెంట్‌గా చిరంజీవి గాడ్‌ఫాదర్‌లోనూ ఓ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. చలాకీ తనం, అందమైన కళ్లతో ఆడియెన్స్?ను కట్టిపడేసిన ఈ చిన్నది... తక్కువ కాలంలోనే యూత్‌లో సూపర్ క్రేజ్‌ను దక్కించుకుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ అందం.. ఎప్పుడూ హాట్ ఫొటోలను షేర్ చేస్తూ తన అందాల్ని ఆరబోస్తుంటుంది. మత్తెక్కించే చూపులు, సెగలు రేపే లుక్స్‌తో కుర్రాళ్ల గుండెల్ని పిండేస్తుంటుంది. ట్రెడిషనల్‌గా, మోడ్రన్‌గా.. రెండింటిలోనూ ఫొటోషూట్స్ చేస్తూ యూత్ మనసుల్ని దోచేస్తోంది.



## కండలు పెంచుతున్న మహేశ్.. షర్ట్ తీసేసి ఫొటో షేర్!

టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా హ్యాండ్సమ్ హీరోల్లో సూపర్ స్టార్ మహేశ్‌బాబు ఒకరు. ఆయన అందం, ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సినిమా సినిమాకు లుక్స్, గ్లామర్ విషయంలో కాస్త ఛేంజ్ చేసినప్పటికీ బాడీ విషయంలో పెద్దగా మార్పులు చేయరు. హీరోగా తన కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి కూడా వయసు ఏమాత్రం పైకి కనిపించకుండా మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. ఆయన్ను ఎవరూ చూసిన వయసు తగ్గిపోతుందనే అంటుంటారు. అలా ఐదు పదుల వయసు దగ్గర పడుతున్నప్పటికీ కూడా ఇంకా పాతికేళ్ల కుర్రాడిలానే కనిపిస్తుంటారు.

# క్రీడలు



## మహిళల ప్రీమియర్? లీగ్ మస్కట్? వీడియో చూశారా

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 కి సర్వం సిద్ధమయ్యింది. ఇప్పటికే జట్లతో పాటు సభ్యుల వివరాలను వెల్లడించిన బీసీసీఐ తాజాగా ప్రీమియర్ లీగ్ మస్కట్‌ను ఆవిష్కరించింది. 'శక్తి' అనే ఓ పులి బొమ్మను మస్కట్‌గా తెలుపుతూ బీసీసీఐ సెక్రటరీ జై షా ఓ వీడియోను రిలీజ్ చేశారు. 'శక్తి రంగంలోకి దిగడానికి సిద్ధంగా ఉంది. ఇది ప్రారంభం మాత్రమే' అని రాసుకొచ్చారు. బ్లూ కలర్ జెర్సీ వేసుకున్న ఆ అందాల పులి బొమ్మ క్రికెట్ బ్యాట్ చేతబట్టి స్టేడియంలో విజృంభించింది. డబ్ల్యూపీఎల్?కు ఈ మస్కట్ మరింత వన్నె తెచ్చింది. కాగా క్రికెట్ చరిత్రలో తొలిసారి మహిళల ప్రీమియర్ లీగ్ జరగనుంది.

## అరగంటలో 6 వికెట్లు తీసిన యాష్, ఉమేశ్
# ఆసీస్ 197 ఆలౌట్



ఇండోర్ టెస్టు రసవత్తరంగా సాగుతోంది. రెండో రోజు ఉదయం టీమ్ఇండియా బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్‌తో రవిచంద్రన్ అశ్విన్, రివర్స్ స్వింగ్‌తో ఉమేశ్ యాదవ్ కేవలం అరగంటలో 6 వికెట్లు పడగొట్టారు. 186/4తో గురువారం ఆట ఆరంభించిన ఆసీస్‌ను 76.3 ఓవర్లకు 197 స్కోరుకు ఆలౌట్ చేశారు. 88 పరుగుల ఆధిక్యానికి పరిమితం చేశారు. 19 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆట మొదలు పెట్టిన పీటర్ హ్యాండ్స్ కాంబ్ (19), కామెరాన్ గ్రీన్ (21) ఎక్కువ బంతులే ఆడినా స్కోర్ చేయులేకపోయారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా భోజన విరామానికి వికెట్లేమీ నష్టపోకుండా 13 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (5), శుభ్‌మన్ గిల్ (4) క్రీజులో ఉన్నారు.

**బౌలింగ్ అదిరింది!**

గురువారం ఉదయం క్రీజులోకి వచ్చిన హాండ్స్‌కాంబ్, కామెరాన్ గ్రీన్ ఆట చూస్తుంటే అంత సులభంగా ఔటయ్యేలా కనిపించలేదు. పైగా పేసర్లు విసిరిన బంతుల్ని సమర్థంగా ఎదుర్కొన్నారు. గంట వరకు ఆచితూచి ఆడారు. జట్టు స్కోరు 186 వద్ద హాండ్స్‌కాంబ్‌ను అశ్విన్ ఔట్ చేశాడు. టాసప్ అయిన బంతిని కాంబ్ ముందుకొచ్చి ఆడాడు. బ్యాటుకు తగిలిన బంతిని షార్ట్‌లెగ్‌లోని శ్రేయస్ అయ్యర్ చక్కగా ఒడిసిపట్టాడు. కీలక ఆటగాడు ఔటవ్వడంతో వికెట్ల పతనం మొదలైంది. మరో రెండు పరుగులకే కామెరాన్ గ్రీన్‌ను ఉమేశ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ తర్వాత అలెక్స్ కేరీ (3), మిచెల్ స్టార్క్ (1), నేథన్ లైయన్ (4), టాడ్ మర్ఫీ (0) ఔటయ్యేందుకు ఎంతో సమయం పట్టలేదు.